



నేడు నేమకల్లుకు సీఎం

అనంతపురం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు శనివారం రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. బొమ్మనహాల్ మండలం నేమకల్లు ఇందిరమ్మ కాలనీలో ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తారు. ఆ తరువాత నేమకల్లు గ్రామస్థులతో సమావేశమౌతారు. ఉండవల్లి నుంచి రోడ్డుమార్గాన విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి విమానంలో బళ్లారి జిల్లా జిందాల్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలిక్యాప్టర్‌లో నేమకల్లుకు బయలు చేరుకుంటారు. ఎంపిక చేసిన లబ్ధిదారుడి నివాసానికి వెళ్లి పింఛన్ అందజేస్తారు. నేమకల్లు ఆంజనేయస్వామిని దర్శించుకుని, గ్రామస్థులతో సమావేశమౌతారు.

రబీపైనే ఆశలు 6

అంతులేని శోకం..

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
గాలిలో కలుస్తున్న విలువైన ప్రాణాలు
మృతుల్లో యువతే అధికం
రోడ్డున పడుతున్న కుటుంబాలు

హిందూపురం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): వాహనాల్లో బయటికి వెళ్తే తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకుంటామన్న భరోసాపోయింది. రహదారులపై జాగ్రత్తలు తీసుకోకపోవడం, అతివేగం, కునికిపాటు, రోడ్డుపై గుంతలు, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడంలో నిర్లక్ష్యం, ఏమరపాటు కారణమేదైనా రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందినవారి కుటుంబాలు మాత్రం ఛిద్రం అవుతున్నాయి. వందలాది కుటుంబాల జీవితాల్లో అంతులేని శోకం నిండుతోంది. విలువైన ప్రాణాలు క్షణకాలంలో గాలిలో కలుస్తున్నాయి.
ఈ పరిస్థితుల్లో
బ్లాక్‌స్పాట్లలో

గాలిలో కలుస్తున్న ప్రాణాలు

రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. కొంతమంది నిర్లక్ష్యం, మరికొంతమంది నిద్ర మత్తు, మద్యం అతిగా సేవించి, మరికొందరు వేగం వీటితో పాటు ఛిద్రమైన రోడ్ల ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. కారణం ఏదైనా శోకం మాత్రం బాధితులతోపాటు వారి కుటుంబాలు అనుభవించాల్సి వస్తోంది. కొంతమంది విద్యార్థులు కూడా ప్రమాదాల్లో దుర్మరణం చెందడం ఆందోళన కలిగించే అంశం. 20ఏళ్లు కూడా నిండకుండా గారాబంతో పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు ఇప్పిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అవగాహనలోపంతో వేగంగా వెళ్లి బోల్తాపడటం, వేరే వాహనాలను ఢీకొని మృతిచెందడం సర్వసాధారణమైంది.

సైతం కనీస చర్యలు చేపట్టడంలో సంబంధిత శాఖలు విఫలమవుతున్నారని చెప్పవచ్చు. నివారణకు తీసుకోవాల్సిన చర్యలు అంతంతమాత్రమేనని రోజురోజుకీ పెరుగుతున్న ప్రమాదాలు చెబుతున్నాయి. రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. పోలీసుల చర్యలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయన్నది బహిరంగ విమర్శ. ఇటీవల రోడ్డు భద్రతపై పోలీసు, రవాణాశాఖలు పూర్తిగా మరిచాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు ఆగమేఘాలపై స్పందించేవారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలపై అంతంత మాత్రంగానే స్పందిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రమాదాలు షరామామూలయ్యాయి.

ఒక్కసారిగా అల్లకల్లోలం

రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోతుండగా.. మరికొంతమంది క్షతగాత్రులవుతున్నారు. ఓ వ్యక్తి మృతిచెందితే అతడిపై ఆధారపడిన కుటుంబం రోడ్డున పడుతుంది. బంధువుల కుటుంబాలు కూడా క్షోభ అనుభవించాల్సి వస్తుంది. అప్పటివరకు సుఖమయంగా ఉన్న జీవితాలు అల్లకల్లోలాలుగా మారుతాయి. పిల్లలు అనాథలైపోతారు. ఇలా దెబ్బతిన్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ప్రమాదాల్లో గాయపడి దీర్ఘకాలికంగా మంచాలపై పడినవారి పరిస్థితి మరీదారుణం. వారి బాగోగులు చూడటానికి కూడా ఇబ్బందిగా ఉంటుంది.

యువతే అధికం

ఇటీవలి రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే మృతుల్లో అధికంగా యువతే ఉంటున్నారు. హిందూపురం, పెనుకొండ, నియోజకవర్గాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే మృతుల్లో 70శాతం మంది యువతే ఉన్నారు. ఇది సమాజానికి ఎంతో చేటని అధికారులే పేర్కొంటున్నారు. చాలా మంది వాహనాలు నడిపే యువతకు వేగ నియంత్రణ తెలియదు. అప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించే పరిజ్ఞానం అంతంతమాత్రమే. దీనికితోడు వయసుకు మించిన వాహనం నడుపుతున్నారు. ఫలితంగా కొంతమంది పెళ్లి కానివారు, మరికొంతమంది పెళ్లైన కొన్నేళ్లకే అసువులు బాస్తుండటంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంటోంది.



మద్యం మత్తు, అతివేగం..

చిన్నవయసుకే మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. రోజురోజుకీ వేగవంతమైన వాహనాలు రోడ్డుపైకి వస్తుండడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది. ఇటీవల లేపాక్షి మండలంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఆ యువకుడు మద్యం సేవించి వాహనం నడిపినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇటీవల పరిగి మండలంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించారు. వీరు కర్ణాటకకు వెళ్లి మద్యం తాగి, ఆ మత్తులో వస్తుండగా మరోవాహనం ఢీకొని మృతిచెందారు. ఇందులో ఎదురుగా వస్తున్న వాహనంలో ఉన్న వ్యక్తికూడా మృతిచెందాడు. దీనిని బట్టి మద్యం సేవించి వాహనం నడిపితే వారితో పాటు ఎదురుగా వచ్చే వాహనాలు ప్రమాదం జరిగినపుడు వారి ప్రాణాలు కూడా తీసుకెళ్తున్నారు. రహదారులను విస్తరించడం, వాహనాలు వేగంగా వెళ్తుండటంతో మలుపుల వద్ద వేగం నియంత్రించలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ కారణాలన్నింటితో రోజురోజుకీ రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. సంబంధిత శాఖలు రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెండు నియోజకవర్గాల్లో 130 మంది మృతి

హిందూపురం, పెనుకొండ నియోజకవర్గాల పరిధిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 200కిపైగా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. పోలీసు రికార్డుల్లోనే 150దాకా ఉన్నాయి. వీటిలో 130మంది చనిపోగా.. 180 మందికిపైగా క్షతగాత్రులుగా మిగిలారు. మరికొంతమంది దీర్ఘకాలికంగా మంచానికే పరిమితమయ్యారు. చాలామంది వాహనం నడిపేవారికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఉండదు. దీంతో ప్రమాదాలు జరిగితే కేసులు లేకుండా సెటిల్‌మెంట్ చేసి, పంపిస్తున్నారు. పది ప్రమాదాల్లో మూడైనా ఇలాంటివి ఉంటాయి. రెండు నియోజకవర్గాల పరిధిలోనే ఏడాదిలో ఇంతమంది మృతిచెందారంటే రోడ్డు ప్రమాదాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.



ఆస్పత్రి వద్ద విలపిస్తున్న చేతన్ తల్లి పుష్పలత, చేతన్ (ఫైల్)



అయ్యో.. దేవుడా..

బాలుడి దారుణ హత్య

భర్తకు దూరమై..
ఒక్కగానొక్క కొడుకే ప్రపంచంగా..
ఆ తల్లి బతుకుతోంది..
పంచప్రాణాలూ బిడ్డపైనే పెట్టుకుంది..
ఫ్యాక్టరీలోకి పనికెళ్లి వచ్చిన డబ్బుతో
బిడ్డను పోషించుకుంటోంది..
రోజులాగానే బిడ్డ బడికెళ్లాడు..
ఎవరో బండిలో తీసుకెళ్లారని తెలిసి..
అమ్మ గుండె గాబరాపడింది..
బిడ్డ కోసం తల్లడిల్లింది..
క్షేమంగా రావాలని కోరుకుంది..
మానవ మృగాలు
బిడ్డను పొట్టన బెట్టుకున్నాయని తెలిసి..
కాళ్లు, చేతులు కట్టేసి.. గొంతు కోసి..
నిర్జీవంగా పడివున్న బిడ్డను చూసి..
ఆ తల్లి గుండె పగిలింది..
ఇక.. ఎవరి కోసం బతకాలంటూ
కన్నీరుమున్నీరుగా విలపించింది..

కన్నీరుమున్నీరైన తల్లి
ఇక.. ఎవరి కోసం బతకాలంటూ గుండెలు బాదుకున్న వైనం



7లో

తప్పని నిరీక్షణ

జనన ధ్రువీకరణ పత్రాల జారీకి సర్వర్ సమస్య
దరఖాస్తుదారుల పడిగాపులు



బర్త్ సర్టిఫికెట్ల కోసం బారులు తీరిన దరఖాస్తుదారులు.. సర్వర్ పనిచేయక ఖాళీగా ఉన్న సిబ్బంది



బత్తలపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): స్థానిక ఒకటో సచివాలయంలో జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులకు పడిగాపులు తప్పట్లేదు. సర్వర్ సమస్యతో మరింత జాప్యమవుతోంది. రోజూ జనన ధ్రువీకరణ పత్రాల కోసం వందల సంఖ్యలో వస్తున్నారు. సర్వర్ సమస్యతో రోజంతా పడిగాపులు కాసి, ఉసూరుమంటూ వెనుదిరిగి వెళ్తున్నారు. మండల కేంద్రంలో ఆర్డీటీ ఆస్పత్రి ఉండడంతో రాయలసీమలోని చాలాప్రాంతాల నుంచి గర్భిణులు ప్రసవాలకు వస్తుంటారు. ప్రసవం తరువాత వారి పిల్లలకు బత్తలపల్లి సచివాలయంలోనే బర్త్ సర్టిఫికెట్లు జారీ చేస్తారు. నెల రోజు రోజులుగా విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ ఐడీ నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. అందుకు తప్పులు లేని, ఆధార్ వివరాలతో సరిపోయే బర్త్ సర్టిఫికెట్ అవసరం. దీంతో ఆర్డీటీ ఆస్పత్రిలో ప్రసవమైన వారు బర్త్ సర్టిఫికెట్ కోసం బత్తలపల్లి సచివాలయనికి రోజూ వందల సంఖ్యలో వస్తున్నారు. శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సర్వర్ పనిచేయక ప్రజలు నిరీక్షించాల్సి వచ్చింది. గంటల తరబడి లైన్‌లో నిల్చుని ఓపిక నశించి, సిబందితో పలువురు వాగ్వాదానికి దిగుతున్నారు. వారి ఇబ్బందులపై 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. దీనిపై జిల్లా అధికారులు స్పందించడంతో వారి ఆదేశాల మేరకు ఎంపీడీఓ నరసింహానాయుడు సచివాలయన్ని తనిఖీ చేశారు. సమస్య పరిష్కారానికి మూడు షిఫ్టుల్లో సచివాలయ సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. రెండ్రోజులు గడిచినా సిబ్బందిని నియమించింది లేదు, మూడు షిఫ్టులుగా పని చేయించిందీ లేదు. దీంతో జనన ధ్రువపత్రాలకు దరఖాస్తులు పెరుగుతూనే ఉన్నాయి. ప్రజలు పనులు వదులుకుని సుదూర ప్రాంతల నుంచి రోజూ బత్తలపల్లి సచివాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ఉదయం 6 నుంచి 10వరకు, సాయంకాలం5నుంచి 11 వరకు సర్వర్ బాగా పనిచేస్తుంది. జిల్లా అధికారులు స్పందించి ఆ సమయంలో సచివాలయ సిబందిని నియమించి, ప్రజల సమస్యను పరిష్కరించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

పాపం.. పెద్దాయన..

కొట్టంలో సజీవ దహనం



కాలిపోయిన కొట్టం

వయసు పైబడింది.
కళ్లు కూడా కనిపించవు.
పైకిలేచి నడవలేడు..
ఇంటి సమీపాన కొట్టంలో ఉంచారు..
అక్కడే పడుకున్నాడు..
అర్ధరాత్రి దాటింది..
విపరీతమైన చలి..
భరించలేక బీడీ అంటించాడు..
అగ్గిపుల్లను పక్కకు పడేశాడు..
అది.. పడుకున్న పరుపుపైనే పడింది..
మంటలు వ్యాపించాయి..
చెలరేగాయి..
గట్టిగా అరవలేడు..
పైకి లేచి బయటికెళ్లలేడు..
అలాగే సజీవ దహనమయ్యాడు..
పాపం.. పెద్దాయన..

ధర్మవరంరూరల్, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓబుళనాయునిపల్లిలో గురువారం అర్ధరాత్రి దాటాక కొట్టం అంటుకుని బొమ్మక్కగారి పోతులయ్య (72) సజీవ దహనమయ్యాడు. గ్రామస్థులు, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోతులయ్యకు కళ్లు సరిగా కనిపించవు. కాలకృత్యాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో ఉన్నాడు. ఇటీవల కాలు విరిగి, దెబ్బతింది. అతడి భార్య నారాయణమ్మ పదేళ్ల క్రితమే మృతిచెందింది. పోతులయ్య కుమారుడు గంగాధర్ ప్రస్తుతం అయ్యప్ప మాల ధరించాడు. దీంతో పోతులయ్యను ఇంటి సమీపంలో రేకులషెడ్డు వేసి, దానిపై బోద కప్పి, అందులో ఉంచి, సపర్యలు చేస్తుండేవారు. అందులోనే పోతులయ్య గురువారం రాత్రి నిద్రించాడు. అర్ధరాత్రి దాటాక లేచి బీడీ అంటించుకుని అగ్గిపుల్లను పక్కకు వేశాడు. ఆ అగ్గిపుల్ల వృద్ధుడు పడుకున్న పరుపుపై పడింది. పరుపు అంటుకుని కొట్టం అంతా మంటలు వ్యాపించాయి. వృద్ధుడు బయటకు వెళ్లలేక అందులోనే ఉండిపోయి, సజీవ దహనయ్యాడు. పొరుగునున్నవారు మంటలను గమనించి, కేకలు వేశారు. కుమారుడు, గ్రామస్థులు వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే వృద్ధుడు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. వృద్ధుడి కుమారుడు గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



పోతులయ్య (ఫైల్)



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వైసీపీ నాయకుడి భవనం
అక్రమమే

ప్రాథమిక విచారణలో తేల్చిన అధికారులు
కూల్చివేతకు నోటీసులు

పుట్టపర్తి టౌన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పట్టణ నడిబొడ్డున వైసీపీ నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి నిర్మించిన భవనం అక్రమమేనని అధికారులు ప్రాథమిక విచారణలో తేల్చారు. నీటి పారుదల శాఖకు చెందిన వాగు స్థలం కబ్జాపై 'వాగును మింగిన వైసీపీ నాయకుడు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' శుక్రవారం ప్రచురించిన కథనం అధికారుల్లో చలనం తెచ్చింది. నీటిపారుదల శాఖ భూమి ఆక్రమణపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆర్డీఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి పారుదల శాఖకు చెందిన వాగు భూమిలో, అనుమతులు కూడా లేకుండానే భవన నిర్మాణం చేపట్టినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. కూల్చివేతకు చర్యలు చేపడుతున్నారు. మున్సిపాలిటీ పరిధి ఎనుములపల్లి రెవెన్యూ పొలం సర్వే నంబరు 16-1లో వైసీపీ నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి 6.50 ఎకరాల విస్తీర్ణంలో జీప్లస్-2 భవన నిర్మాణ అనుమతుల కోసం మున్సిపాలిటీకి దరఖాస్తు చేసుకున్నాడు. తాత్కాలిక అనుమతులు మాత్రమే ఇచ్చారు. ఎన్ఓసీ కూడా లేదు. తుది అనుమతులు ఇవ్వకుండానే నిబంధనలకు విరుద్ధంగా పక్కనున్న సర్వే నంబరు 15 భూమిలో జీప్లస్-4 బిల్డింగ్ నిర్మించారని తేలిందన్నారు. 10సెంట్లుపైగా స్థలం ఆక్రమించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ అక్రమ నిర్మాణంపై ఇదివరకే రెండుసార్లు నోటీసులు ఇచ్చామన్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన ఈ బిల్డింగ్ కూల్చివేతకు నోటీసులు ఇవ్వడానికి విజయభాస్కర్‌రెడ్డి వద్దకెళితే తీసుకునేందుకు తిరస్కరించారన్నారు. భవనానికి నోటీసులు అతికించామన్నారు. రిజిస్టర్డ్ పోస్టు ద్వారా బిల్డింగ్ కూల్చివేత నోటీసులను విజయభాస్కర్ రెడ్డికి పంపించామని కమిషనర్ వివరించారు.

సర్వే చేసి ఇరిగేషన్ శాఖకు అప్పగిస్తాం: సువర్ణ, ఆర్డీఓ



బిల్డింగ్ పొలం సర్వే నంబరు 15లో ఇరిగేషన్ శాఖకు చెందిన 64 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి, బిల్డింగ్ నిర్మించినట్లు తేలితే దానిని కూల్చివేస్తాం. స్థలాన్ని ఇరిగేషన్ శాఖకు అప్పగిస్తాం.

ప్రతి ఇంటినుంచి వ్యాపారవేత్త

అదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం
మంత్రి సవిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటి నుంచి వ్యాపారవేత్తను తయారు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారని బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. మండలంలోని రాంపురం పంచాయతీ కొండంపల్లిలో రూ.30 లక్షల వ్యయంతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి మంత్రి శుక్రవారం భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీయువకులకు ఎంఎస్ఎంఈల ద్వారా సొంతూరిలోనే శిక్షణ ఇప్పిస్తామన్నారు. తద్వారా ఉపాధి కల్పిస్తామన్నారు. పలువురికి ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తామని మంత్రి వివరించారు. కాగా, నియోజకవర్గ వ్యాప్తంగా రూ.72 కోట్లతో 147 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించనున్నట్లు తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మల్లికార్జున, డీఈ శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ నారాయణస్వామి, మాజీ ఎంపీపీ కేశవయ్య పాల్గొన్నారు.



హుండీని లెక్కిస్తున్న గ్రామస్థులు

లేపాక్షి హుండీ ఆదాయం రూ.7.71 లక్షలు

లేపాక్షి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గా వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం ఆలయంలో లెక్కించారు. ఆరు నెలలకుగాను రూ.7.71 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈఓ నరసింహమూర్తి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా సూర్యనారాయణ రెడ్డి

పుట్టపర్తిరూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా సూర్యనారాయణ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈయన గతంలో జీఏడీ అమరావతిలో ఉన్నారు. డిప్యూటీ కలెక్టర్ల సాధారణ బదిలీల్లో భాగంగా సూర్యనారాయణరెడ్డిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా జిల్లాకేంద్రానికి బదిలీ చేశారు.

67 మంది కానిస్టేబుళ్ల బదిలీ

పుట్టపర్తి రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెద్దఎత్తున పోలీసు కానిస్టేబుళ్లను బదిలీ చేశారు. వివిధ పోలీసుస్టేషన్లలో పనిచేస్తున్న 67 మంది కానిస్టేబుళ్లను బదిలీచేస్తూ శుక్రవారం రాత్రి ఎస్పీ రత్న ఉత్తర్వులు జారీచేశారు. వారు వెంటనే వారు బదిలీ అయిన స్థానాల్లో రిపోర్టు చేసుకోవాల్సిందిగా అందులో ఆదేశించారు. దీంతో సుదీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న కానిస్టేబుళ్లకు స్థానచలనం లభించింది.

న్యూస్‌బాక్స్

విద్యాశాఖలో ఇద్దరు ఏడీల బదిలీ

అనంతపురం విద్య, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)లు బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)లు, డిప్యూటీ డీఈఓలను బదిలీ చేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం బయటకొచ్చాయి. అనంతపురం జిల్లా డీఈఓ ఆఫీస్‌లో ఏడీగా పనిచేస్తూ, సమగ్రశిక్ష ప్రాజెక్టులో ఇన్‌చార్జ్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ (ఏపీసీ)గా వ్యవహరిస్తున్న నాగరాజు బదిలీ అయ్యారు. ఆయనకు విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయానికి పోస్టింగ్ ఇచ్చారు. పెనుకొండ డివిజన్ డిప్యూటీ డీఈఓగా పనిచేస్తున్న ఏడీ రంగస్వామిని సైతం బదిలీ చేశారు. ఆయనను చిత్తూరు జిల్లా డీఈఓ కార్యాలయ ఏడీగా నియమించారు.

ఉచిత డీఎస్సీ శిక్షణ

అనంతపురం ప్రెస్‌క్లబ్/పుట్టపర్తిరూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మైనార్టీ విద్యార్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు రెండు జిల్లాల మైనార్టీ సంక్షేమశాఖ ఏడీలు రామసుబ్బారెడ్డి, రమణారెడ్డిలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముస్లిం, క్రైస్తవులు(బీసీ-సి), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీ తదితర కేటగిరీల విద్యార్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే వీరందరికీ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన సంస్థలు, అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో శిక్షణ పొందగోరు వారు, అలాగే శిక్షణ ఇవ్వదలచిన సంస్థలు లేదా అభ్యర్థులు www.apcedmmwd.org పోర్టల్ ద్వారా లేదా విజయవాడలోని మైనార్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు పంపాలన్నారు. వివరాలకు ఫోన్ : 0866-2970567 సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

దుడ్లు ఖర్చు పెట్టండి

- వాటర్‌షెడ్ నిధులు మార్చిలోపు వినియోగించుకోవాలి
- రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖకుమార్



హంపాపురంలో పనులను పరిశీలిస్తున్న వాటర్‌షెడ్ రాష్ట్ర డైరెక్టర్

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది సహజ వనరుల యాజమాన్యం (ఎన్ఆర్ఎం) కింద జిల్లాకు కేటాయించిన వాటర్‌షెడ్ ప్రాజెక్టు నిధులను వచ్చే మార్చిలోపు వినియోగించుకోవాలని, లేని పక్షంలో వెనక్కు చెల్లించాలని ఏపీ రాష్ట్ర వాటర్‌షెడ్ పథకం డైరెక్టర్ షణ్ముఖకుమార్ తెలిపారు. జిల్లాలోని శింగనమల మండలం వెస్ట్ నరసాపురం, రాప్తాడు మండలం హంపాపురం, కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామాల్లో చేపట్టిన వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో రైతులతో మాట్లాడారు. రైతులకు అవసరమైన రాతికట్టడాలు, ఫాం పాండ్లు, చెక్ డ్యాంలు, కుంటలను సహజ వనరుల యాజమాన్యం కింద కేటాయించిన నిధులతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అమృత్‌సరోవర్, ఎన్ఆర్ఎం పనులను పరిశీలించారు. ఇటీవల హంపాపురం వాటర్‌షెడ్ ప్రాజెక్టుకు జాతీయ స్థాయి అవార్డు వచ్చిన నేపథ్యంలో అదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వాటర్‌షెడ్ అడిషనల్ పీడీ సుధాకర్ రెడ్డి, ఏపీడీ కృష్ణచైతన్య, ఏపీఓ శ్రీవిద్య, పెద్ద ఈశ్వరయ్య, సిబ్బంది, వాటర్‌షెడ్ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు గాయకుల ఎంపిక

అనంతపురం అర్బన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాయలసీమలోని కళాకారులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో నూరేళ్ల నా ఊరు కావ్యం పాడేందుకు అనంతపురంలో డిసెంబరు 1న గాయనీ గాయకులను ఎంపిక చేయనున్నట్లు ప్రముఖ సినీ గేయ రచయిత, ప్రజా కవి వరంగల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అనంతపురం ప్రెక్ క్లబ్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా గాయనీ, గాయకుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 243 చరణాల గేయ కావ్యాన్ని 243 మంది గాయనీ గాయకులతో ఆలపించేందుకు ఈ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిసున్నామన్నారు. కార్యక్రమంలో న్యాయవాది వాల్మీకి హరి, జూపాక శివ, మహేష్, శీను, డాక్టర్ రామాంజనేయులు, వెంకటరావు, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

రబీపైనే ఆశలు

- విస్తారంగా వేరుశనగ సాగు
- ఖరీఫ్ నష్టాలకు వెరవని రైతన్న



వేరుశనగ పంట

చెన్నేకొత్తపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఖరీఫ్ సాగు రైతులకు తీవ్ర నష్టాలను మిగిల్చింది. వర్షాభావ పరిస్థితుల వల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతింది. కొన్ని ప్రాంతాల్లో అసలు సాగే చేయలేదు. కనీసం సాగు చేసిన చోట కూడా పెట్టుబడులు రాని పరిస్థితి. అయినా సేద్యంపై మమకారం పోగొట్టుకోని రైతన్న రబీలోనైనా మంచి పంటలు పండిద్దామన్న సాగుకు సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే చాలా మంది విత్తన సాగును ప్రారంభించారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో బోరుబావుల కింద విరివిగా పంట సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

కష్టాల ఖరీఫ్

ఖరీఫ్ సీజన్‌లో వరుణుడు ముఖం చాటేయడంతో చాలా వరకు పంట తీవ్రంగా దెబ్బతింది. కొన్ని చోట్ల పంట సాగు కాకపోవడంతో భూములు బీళ్లుగా మారాయి. వ్యవసాయ అధికారులు తెలిపిన మేరకు చెన్నేకొత్తపల్లి మండలంలో 35వేలకు ఎకరాలకు గాను 8547 ఎకరాల్లో మాత్రమే పంట సాగైంది. రామగిరిలో 28వేలకు ఆరు వేలు, కనగానపల్లిలో 35వేలకు 14,846 ఎకరాలలో పంట సాగైనట్లు అధికారులు చెబుతున్నారు.

జోరుగా సాగు

రబీ సీజన్ మీద ఆశతో రైతులు నవంబరు ప్రారంభం నుంచే వేరుశనగను సాగుచేస్తున్నారు. సీకేపల్లి మండలంలో ప్రస్తుతానికి 150 హెక్టార్లకు పైగా సాగు అవ్వగా రామగిరిలో 120, కనగానపల్లి 130 హెక్టార్ల వరకు పంట సాగైనట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. డిసెంబరు 15 వరకు సమయం ఉండటంతో సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకావం ఉందని వారు వెల్లడించారు. వరుస తుఫాన్‌ల ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా బోర్లలో నీరు సమృద్ధిగా ఉండటంతో వేరుశనగ సాగువైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

నాలుగు ఎకరాల్లో పంట సాగు చేశా



రెండు వారాల కిందట నాలుగు ఎకరాలలో వేరుశనగ పంట సాగు చేశా. గత ఖరీఫ్‌లో పంట దెబ్బతిని నష్టపోయా. ఈసారైన పంట దిగుబడి వస్తుందన్న నమ్మకంతో బోరు కింద బావుల కింద పంట సాగుచేశా.

- వెంకటేశ్, రైతు, మేడాపురం, సీకేపల్లి

ఖరీఫ్‌లో నష్టపోయా



ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగపంటను సాగు చేసి నష్టపోయా. బోర్లలో నీరు తక్కువ ఉన్నప్పటికీ వర్షాన్ని నమ్ముకుని వేరుశనగ పంట వేశా. అయితే వర్షాలు రాక, బోర్లలో నీరు లేక పంట దెబ్బతిని నష్టపోయా. ప్రస్తుతం రబీ కింద ఐదెకరాలలో పంటను సాగుచేశా.

- శ్రీనివాసులు, రైతు, మామిళ్లపల్లి, కనగానపల్లి

విత్తనశుద్ధి తప్పనిసరి



రబీలో వేరుశనగ సాగుకు ఎక్కువమంది రైతులు మొగ్గు చూపుతున్నారు. పంట సాగులో విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలి. ఎకరా దుక్కిలోకి బస్తా యూరియా, మూడు బస్తాల సూపర్, అర బస్తా పొటాష్‌ను కలిసి వేసుకోవాలి. ఎకరాకు 70 నుంచి 100కిలో విత్తనాన్ని ఇరుసాళ్లుగా విత్తుకోవాలి. మొలకెత్తిన తరువాత 25రోజుల నుంచి 30 రోజుల్లోపు మొదటి స్ప్రే ఒకలీటర్ నీటికి 2 ఎంఎల్ రోగోర్, అసిపేట్‌ను కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఇలా పంట వివిధ దశల్లో మెలకువలను పాటిస్తే మంచి దిగుబడులను సాధించవచ్చు. రబీలో పంట సాగుచేసిన రైతులందరూ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలి.

- ఉదయ్‌కుమార్, ఏఓ, సీకేపల్లి

శుద్ధ అబద్ధం

పాఠశాలల్లో నిరుపయోగంగా శుద్ధజల యంత్రాలు

కొన్నింటిలో నేటికీ అమర్చని వైనం



పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్



నిరుపయోగంగా వాటర్ ప్యూరిఫయర్

పెద్దవడుగూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. యంత్రాలు నాసిరకంగా ఉండటంతో కొన్ని నెలలు మాత్రమే పని చేశాయి. మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు 46 ఉన్నాయి. అందులో 3587మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేశారు. తక్కువగా ఉన్న పాఠశాలల్లో వాటర్ ప్యూరిఫైడ్ యంత్రాలను అమర్చారు. బుర్నాకుంట, కోనాపురం గ్రామాల్లో ఎన్నికల కోడ్ కారణంగా బిగించలేదు. యంత్ర పరికరాలు పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు చందాలు వేసుకొని మినరల్‌వాటర్‌ను కొనుగోలు చేసి విద్యార్థులకు అందిస్తున్నారు. పరికరాలు పనిచేయకపోతే ఎంబీఎంఎం యాప్ ద్వారా ఫిర్యాదుచేస్తే తక్షణమే మరమ్మతులు చేస్తారని గతంలో చెప్పారు. అయితే ప్రధానోపాధ్యాయులు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా స్పందన కరువైంది. ఇదేమిటని వారిని ప్రశ్నిస్తే ప్రభుత్వం మారింది మేము వచ్చి పనులు చేస్తే అందుకు సంబంధించిన బిల్లులు మంజూరు కావని చెప్పడంతో కొందరు ఉపాధ్యాయులు సొంతంగా డబ్బులు వేసుకుని చిన్న, చిన్న మరమ్మతులు చేయించుకుంటున్నారు.

యాప్ ద్వారా లాభం లేదు

నీటిశుద్ధి యంత్రాలు పని చేయకపోతే యాప్‌ద్వారా ఫిర్యాదు చేస్తే మరమ్మతులు చేస్తారని చెప్పారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేదు. దీంతో ఏమి చేయలేక మిన్నకుండిపోతున్నాం.

- సుధాకర్‌బాబు, ప్రధానోపాధ్యాయుడు, పెద్దవడుగూరు జడ్పీహెచ్ఎస్

సెంచరీతో మెరిసిన వీరా



అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): బీసీసీఐ క్రికెట్ పోటీల్లో ఆంధ్ర జట్టు ఆటగాడు వీరారెడ్డి సెంచరీతో మెరిశాడు. మంగళగిరిలో బీసీసీఐ అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో భాగంగా శుక్రవారం ఆంధ్రా, ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన పోటీలో మొదటి ఇన్నింగ్స్‌లో ఆంధ్రా 139పరుగులకే ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన 85పరుగులకే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆంధ్రా జట్టులో జిల్లా క్రీడాకారుడు వీరారెడ్డి 106పరుగులు చేసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఆంధ్రా జట్టు 337పరుగులకు ఆలౌటైంది. సెంచరీ వీరుడు వీరారెడ్డిని జిల్లా క్రికెట్ సంఘం ఇన్‌చార్జి కార్యదర్శి భీమలింగారెడ్డి అభినందించారు.

పాండిచ్చేరిని పడగొట్టిన తేజస్విని.. చక్రిక



చక్రిక



తేజస్విని

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బీసీసీఐ అండర్-15 బాలికల జాతీయ క్రికెట్ పోటీల్లో జిల్లాకు చెందిన చక్రిక, తేజస్విని ప్రతిభ చాటారు. ఒడిశాలోని కటక్‌లో జరుగుతున్న బీసీసీఐ-15 జాతీయస్థాయి బాలికల క్రికెట్ పోటీల్లో ఆంధ్రా, పాండిచ్చేరి జట్లు తలపడ్డాయి&. ఆంధ్రా జట్టు 26ఓవర్లలో 3వికెట్లకు 124పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన పాండిచ్చేరి 24.2ఓవర్లలో 49పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఇందులో జిల్లా బౌలర్లు తేజస్విని 5, చక్రిక రెండు వికెట్లు పడగొట్టారు. వీరిని జిల్లా క్రికెట్ సంఘం ఇన్‌చార్జి కార్యదర్శి భీమలింగారెడ్డి అభినందించారు.

రేపు వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లా సమావేశం



మాట్లాడుతున్న దేవళ్ల మురళి

అనంతపురం అర్బన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఐదో రోడ్డు సాయిబాబా ఆలయంలో ఆదివారం ఉమ్మడి జిల్లా వడ్డెర్ల సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వడ్డెర్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళి పేర్కొన్నారు. స్థానిక శ్రీనివాస్ నగర్‌లోని వడ్డెర్ల సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో వడ్డెర్ల సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నూతన అధ్యక్షుడిని ఎంపిక చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన వడ్డెర్లు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మల్లికార్జున, కుంచెపు వెంకటేష్, పెద్దమారెప్ప, ఆంజనేయులు, సంగప్ప, రవీంద్ర, వెంకటరమణ, సుధాకర్ పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో షెడ్ల నిర్మాణం



పాడిపశువుల షెడ్

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం ద్వారా పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పౌల్ట్రీ షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది. జిల్లాలో 1475 షెడ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఉపాధి పథకం జాబ్‌కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడీ సలీంబాషా కోరారు. ఆసక్తి, అర్హతగల జాబ్‌కార్డుదారులు సమీపంలోని ఉపాధి సిబ్బందిని సంప్రదించి డిసెంబరు 26లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

వివిధ రకాలు..

ఉపాధి జాబ్‌కార్డు కలిగినవారికి ఐదెకరాల లోపు పొలం ఉండాలి. రెండు పశువులకు రూ.1.13లక్షలు, నాలుగు పశువులకు రూ.1.85లక్షలు, ఆరు పశువులకు రూ.2.30లక్షలు ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వం నిధులు చెల్లిస్తుంది. పౌల్ట్రీ కోళ్లఫారాల నిర్మాణానికి సంబంధించి వంద కోళ్ల ఫారానికి రూ.87వేలు, 200కోళ్ల పెంపకం షెడ్‌కు రూ.1.32లక్షలు చెల్లిస్తుంది. మేకలు, గొర్రెల పెంపకానికి సంబంధించి 20గొర్రెలకు రూ.1.30లక్షలు, 50 గొర్రెలకు రూ.2.30లక్షలు చెల్లిస్తారు. అయితే ఇందులో జాబ్‌కార్డుదారుడైన లబ్ధిదారులు 30శాతం వాటా చెల్లించాల్సి ఉంటుంది.

ఎన్నికల బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు



పోస్టల్ బ్యాలెట్ బాక్సును ఏర్పాటుచేస్తున్న ఏడీఆర్ఎం

గుంతకల్లు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైల్వే కార్మిక సంఘ గుర్తింపు కోసం నిర్వహించనున్న ఎన్నికల బ్యాలెట్ బ్యాక్స్‌ను ఏడీఆర్ఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. డిసెంబరు 4, 5, 6 తేదీల్లో రైల్వే కార్మిక సంఘ గుర్తింపు కోసం దేశవ్యాప్తంగా పోలింగ్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఏడీఆర్ఎం సుధాకర్ తన చాంబర్‌లో పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌ను ఏర్పాటుచేశారు. శుక్రవారం నుంచి పోస్టల్ బ్యాలెట్ పేపర్లను స్వీకరించి డిసెంబరు 4నుంచి 6 వరకూ సాధారణ పోలింగ్‌ను నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి సీనియర్ డీపీఓ చౌహాన్, మజ్దూర్ యూనియన్ డివిజన్ కార్యదర్శి విజయకుమార్, ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్, ఏడీఎస్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీలో కీలక పోస్టులు ఖాళీ

ఇన్‌చార్జిలతో పాలన అంతంతే

అనంతపురం సిటీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రోడ్లు భవనాలు శాఖ (ఆర్‌అండ్‌బీ) పరిధిలో పలు కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో పాలన అస్తవ్యస్తంగా మారింది. ఏళ్ల తరబడి ఉద్యోగోన్నతులు లేకపోవడం, నెలలు తరబడి కీలక ఎస్ఈ పోస్టుకు రెగ్యులర్ ఉద్యోగులను నియమించకపోవడంతో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదు. పర్యవేక్షణ లేకపోవడంతో ఉద్యోగుల పనితీరు నానాటికీ తీసికట్టుగా మారింది. ఇన్‌చార్జ్‌ల పాలన ఉండటంతో కొందరు అధికారులు కార్యాలయాలకే రాకుండా సొంత పనులు చక్కబెట్టుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారి రెగ్యులర్ కాకపోవడంతో కింద స్థాయి ఉద్యోగుల్లో కొందరు లెక్క చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్‌అండ్‌బీలో కీలకమైన ఎస్ఈ పోస్టులు సైతం రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో మూడు ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా కీలక పోస్టులు ఖాళీగా ఉండటం, అర్హులైన డీఈఈలకు ఈఈగా ఉద్యోగోన్నతులు లేకపోవడం శాఖ పనితీరుపై ప్రభావం చూపుతోంది.

ప్రమోషన్‌ల కోసం ఎదురుచూపులు..

ఏ శాఖలోనైనా ఈఈ పోస్టు అనేది చాలా కీలకం. అంతటి కీలకమైన ఈఈ పోస్టులే ఆర్‌అండ్‌బీలో ఎక్కువగా ఖాళీ ఉన్నాయి. రాయలసీమ జిల్లాల్లోనే ఎక్కువగా ఎస్ఈ పోస్టులతో పాటు ఈఈ పోస్టుల్లోను రెగ్యులర్ అధికారులు లేకుండా ఉన్నారు. ఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ అర్హులైన డీఈఈలకు ఏళ్ల తరబడి ఉద్యోగోన్నతి కల్పించడం లేదని బాధిత వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి ఆర్‌అండ్‌బీలో ఆయా కేడర్ల ప్రకారం రెగ్యులర్ అధికారులను నియమించడంతో పాటు అర్హులైన ఈఈలకు ఎస్ఈలుగా, డీఈఈలకు ఈఈలుగా ప్రమోషన్ కల్పించి, న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వానికి నివేదించాం

త్వరలోనే రెగ్యులర్ ఎస్ఈలతో పాటు అర్హులైన ఈఈలకు ఎస్ఈలుగా, డీఈఈలకు ఈఈలుగా ప్రమోషన్ కల్పించే విధంగా నివేదికను ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది. రెగ్యులర్ అధికారులు లేకపోవడంతో కొంత సమస్య ఉన్నమాట వాస్తవమే. అయినప్పటికి ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఇన్‌చార్జిలతో త్వరగా పనులు జరిగేలా చూస్తున్నాం.

-నయీముల్లా, ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ



హెలీప్యాడ్, సభాస్థలాన్ని పరిశీలిస్తున్న పయ్యావుల

ఇది పేదల ప్రభుత్వం

- మంత్రి పయ్యావుల కేశవ్

బొమ్మనహాళ్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): తమది పేదల ప్రభుత్వమని, రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళుతోందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మండలంలోని నేమకల్లు గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం వస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఆయన ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజుతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్ సభ స్థలాన్ని పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి నేమకల్లు గ్రామానికి చంద్రబాబు వస్తున్నట్లు తెలిపారు. హంగు ఆర్బాటాలు లేకుండా గ్రామస్థాయిలో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పినట్లుగానే మొదటి నెల నుంచే పింఛన్ పెంపు అమలు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా పాడైన రోడ్లకు కూడా మోక్షం కలిగిందన్నారు. హంద్రీనీవా సమస్య పరిష్కారంపై అధికారులకు ముఖ్యమంత్రి ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినట్లు వెల్లడించారు. రాయదుర్గం నియోజకవర్గంలో బీటీపీ, హెచ్చెల్సీ సమస్య, రోడ్ల అభివృద్ధి ప్రణాళికను ముఖ్యమంత్రికి వివరిస్తానని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, కన్వీనర్లు కేశవరెడ్డి, ధనుంజయ, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పీటీసీ కుమ్మరి మల్లికార్జున, అప్పారావు, ముల్లంగి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



రైలు వంతెన కింద ప్రవహిస్తున్న మురుగునీలో వస్తున్న ద్విచక్ర వాహనదారుడు

రైలు వంతెన కష్టాలు

- బ్రిడ్జి కింద పూడిక మట్టి, మురుగునీటి ప్రవాహం
- వాహనదారులు, పాదచారుల తీవ్ర ఇబ్బందులు



రైలు వంతెన కింద ట్రాఫిక్ జామ్ అవడంతో నిలిచిన ద్విచక్రవాహనదారులు

గుంతకల్లు టౌన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గుంతబావి వీధి సమీపంలో రైలు వంతెన వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న వర్షం కురిసినా వంతెన కిందకు పెద్దఎత్తున మట్టి కొటుకొస్తోంది. దీనికి తోడు మురుగునీరు ప్రవహించడంతో రాకపోకలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ధర్మవరంగేట్ సమీపంలో గుంతబావి వద్ద రైలు వంతెన ఏర్పాటు చేశారు. గతంలో రైలు వంతెన కింద ఆటోలు, ద్విచక్రవాహనాలు, కాలినడక పాదాచారులు వెళ్లేవారు. ప్రస్తుతం ఆటోలు వెళ్లకుండా రోడ్డు మధ్యలో ఇనుప రాడ్‌లను ఏర్పాటు చేశారు. కేవలం ద్విచక్రవాహనాలు మాత్రమే వెళ్తున్నాయి. పాదచారులు వెళ్లాలంటే మురుగునీటిలో నుంచి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ప్రతి పదినిమిషాలకు ఒకసారి రైలు గేట్ వేయడం వల్ల ద్విచక్రవాహనదారులు గుంతబావి కింద ఉన్న రైలు వంతెన కింద నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఒక్కోసారి పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో ఆ దారి గుండా ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైలు వంతెన కింద ఎప్పుడూ చూసిన మట్టి, మురుగు నీరు ప్రవహిస్తుండటంతో ద్విచక్రవాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే మురుగు నీరు ద్విచక్ర వాహనదారులమీద పడుతోందని వాపోతున్నారు. అయితే రైలు వంతెన కింద మరమ్మతులు చేసేందుకు తమకు అధికారం లేదని మున్సిపల్ అధికారులు అంటున్నారు.

రైళ్ల దారి మళ్లింపు

గుంతకల్లు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రైల్వే డివిజన్‌లోని సిమెంట్ నగర్-కృష్ణమ్మ కోన సెక్షన్‌లో, పాణ్యం స్టేషన్ల వద్ద జరుగుతున్న డబ్లింగ్ పనుల కారణంగా గుంతకల్లు, గుత్తి మీదుగా వెళ్లే నాలుగు రైళ్లను దారి మళ్లించనున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పూరి-యశ్వంతపూర్ గరీబ్ రథ్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (నం. 22883)ను డిసెంబరు 6న, దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 22884)ను డిసెంబరు 7న జీన్ స్టేషన్ మీదుగా కాకుండా నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్, అనంతపురం మీదుగా మళ్లిస్తున్నామన్నారు. అలాగే హౌరా-యశ్వంతపూర్ వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (నం. 22831) రైలును డిసెంబరు 4, 11 తేదీల్లో, దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 22832)ను డిసెంబరు 6, 13 తేదీల్లో గుత్తి-జీన్ సెక్షన్ మీదుగా కాకుండా అనంతపురం, గుత్తి ఫోర్ట్, ఎర్రగుంట్ల, నంద్యాల స్టేషన్ల మీదుగా మళ్లించనున్నట్లు రైల్వే అధికారులు వివరించారు.

కోమటికుంట్లలో హైటెన్షన్


పెద్దారెడ్డితో మాట్లాడుతున్న ఎస్ఐ హేమాద్రి


తోట వద్ద గుమిగూడిన పెద్దారెడ్డి అనుచరులు

గ్రామానికి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి రాక
జేసీపీఆర్ కూడా వెళుతున్నారని సోషల్ మీడియాలో వైరల్
అప్రమత్తమై.. పెద్దారెడ్డిని వెనక్కి పంపిన పోలీసులు

పుట్లూరు, నవంబరు29(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో శుక్రవారం హైటెన్షన్ వాతావరణం నెలకొంది. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన తోటకు రావడంతో విషయం తెలుసుకున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కోమటికుంట్లకు భారీ అనుచరగణంతో వస్తున్నాడని సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఇరువురు నాయకులు ఎదురెదురు తలపడితే ఏం జరుగుతుందోనని గ్రామస్థులు భయపడ్డారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ఎస్ఐ హేమాద్రి సిబ్బందితో కలిసి హుటాహుటినా కోమటికుంట్లలోని పెద్దారెడ్డి తోటకు వెళ్లారు. శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని ఇక్కడి నుంచి వెళ్లాలని పెద్దారెడ్డిని కోరారు. దీంతో 'నా తోటలో నేను ఉన్నాను. నేనేమైనా తాడిపత్రి నియోజకవర్గానికి వెళ్లానా?' అంటూ మాజీ ఎమ్మెల్యే పోలీసులను ప్రశ్నించారు. ఇక్కడి నుంచి వెళ్లేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. దీంతో పోలీసులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కొద్దిసేపటి తర్వాత పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు తప్పనిసరిగా వెళ్లాలని చెప్పడంతో భోజనం చేసి వెళ్లిపోయారు. పెద్దారెడ్డి వెళ్లిపోవడంతో పోలీసులు, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. అప్పటికే వైసీపీ నాయకులు, కార్యకర్తలు తోటవద్దకు పెద్దఎత్తున తరలివచ్చారు. యల్లనూరు మండలం తిమ్మంపల్లి, చుట్టుపక్కల గ్రామాల నుంచి వైసీపీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలు, కార్లలో పెద్దఎత్తున తోటకు చేరుకున్నారు. పోలీసులు అందరిని అక్కడి నుంచి పంపించివేశారు. అలాగే పెద్దారెడ్డిని, ఆయన అనుచరుల వాహనాలను మండల శివారులోని గరుగుచింతల పల్లి వద్దకు వెళ్లి పంపించి వేశారు.

డీఎస్పీ ఆరా

కోమటికుంట్లలోని పెద్దారెడ్డి తోట వద్ద పరిస్థితిని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, పుట్లూరు సీఐ సత్యబాబు ఎప్పటికప్పుడు ఫోన్‌ద్వారా ఎస్ఐ హేమాద్రితో ఆరాతీశారు. తాడిపత్రి నుంచి జేసీ ప్రభాకర్‌రెడ్డి అనుచరులు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముందుగా పుట్లూరులో వాహనాలను తనిఖీచేసి పంపాలని ఆదేశించినట్లు తెలిసింది. ఎవరూ రాకుండా నిలిపివేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

బాలికపై అత్యాచారం.. జీవిత ఖైదు

అనంతపురం క్రైం/పుట్లూరు, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారం కేసులో ఒకరికి జీవితఖైదు విధిస్తూ అనంతపురం పోక్సో ట్రైల్ కేసుల కోర్టు న్యాయాధికారి రాజ్య లక్ష్మి తీర్పు ఇచ్చారు. పుట్లూరులో 2020 జూలై 3న భార్యాభర్తలు కూలిపనికి వెళ్లడంతో వారి ఆరేళ్ల కుమార్త ఇంటి ముందు ఆడుకుంటోంది. తలారి రామాంజనేయులు అలియాస్ మూగోడు అనే వ్యక్తి బాలికకు చాక్లెట్ ఇస్తానని నమ్మించి, తన ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై బాధితురాలి అమ్మమ్మ ఫిర్యాదు మేరకు అప్పటి పుట్లూరు ఎస్ఐ వెంకట ప్రసాద్ కేసు నమోదు చేశారు. అనంతరం పోలీస్ అధికారులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతపురం పోక్సో ట్రైల్ కేసుల కోర్టు న్యాయాధికారి రాజ్యలక్ష్మి సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు, రూ.3వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి రూ.10.5లక్షలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ కేసును స్పెషల్ పీపీ ఈశ్వరమ్మ వాదించారు.

టమోటా కిలో రూ.33

అనంతపురం రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ. 33తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌లో శుక్రవారం కిలో సరాసరి ధర రూ. 26, కనిష్ఠ ధర రూ. 20 పలికినట్లు ఆయన తెలిపారు.

పని చేయకపోయినా జీతం

నాలుగేళ్లుగా విధులకు రాని ఏబీపీఎం
బ్యాగుల సరఫరా నిలిచిపోవడంతో అనుమానం
ఎస్ఓ పోస్ట్‌మాస్టర్ విచారణలో బట్టబయలు
సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్న ఉద్యోగి
అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం
ముద్దనాయనపల్లి బ్రాంచ్ పోస్టాఫీసులో వ్యవహారం


ప్రధాన తపాలా కార్యాలయం

అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): తపాలశాఖలో విధులు నిర్వహిస్తున్న ఆ ఉద్యోగి ఒక జీతం సరిపోదనుకున్నాడే ఏమోగానీ, రెండుచోట్ల ఉద్యోగాలు చేస్తూ జీతం డ్రా చేస్తున్నాడు. నాలుగేళ్లుగా ఆ ఉద్యోగి విధులు నిర్వహిస్తున్న పోస్టాఫీసు నుంచే నెలనెలా జీతాలు డ్రా చేస్తున్నాడు. ఇవన్నీ ఆ శాఖలోని అధికారులకు తెలిసినా మామూళ్ల మత్తులో మిన్నకుండిపోయారు. కళ్యాణదుర్గం డివిజన్‌లోని నూతిమడుగు ఎస్ఓ పరిధిలో ఉన్న ముద్దనాయనపల్లి బ్రాంచ్ పోస్టాఫీసులో నాలుగేళ్ల కిందట చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తిని ఆ శాఖ ఉద్యోగులు కొందరు మెరిట్ ఆధారంగా ఏబీపీఎం పోస్టు కింద ఉద్యోగం కల్పించారు. అయితే ఆ వ్యక్తి అప్పటికే హైదరాబాదులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. అయినా అప్పట్లో కొందరు అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఆ వ్యక్తికి ఉద్యోగబాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అయితే ఆ ఉద్యోగి నెల కూడా సరిగ్గా విధులు నిర్వర్తించనట్లు ఆ శాఖ వర్గాలే పేర్కొంటున్నాయి. ఆ బీఓ పరిధిలోని అధికారులను మేనేజ్ చేసుకుంటూ నెలనెలా రూ. 17వేలకుపైగా జీతం డ్రా చేస్తూ వస్తున్నాడు. వచ్చిన జీతంలో ఆ బీఓలో మేనేజ్ చేస్తున్న అధికారులకు పర్సంటేజీల ప్రకారం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తతంగమంతా ఆ డివిజన్‌ను పర్యవేక్షించే ఐపీఓస్థాయి అధికారులు, ఉన్నతస్థాయి అధికారులకు తెలిసినా ముడుపుల మత్తులో మిన్నకుండిపోయారనే విమర్శలు వినవస్తున్నాయి. ఈవిషయంపై ఆ శాఖలోని అధికారులకు నూతిమడుగు పోస్ట్‌మాస్టర్ ఫిర్యాదు చేసి రెండు నెలలవుతున్నా చర్యలు తీసుకోవడంలో ఆ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

వెలుగులోకి వచ్చిందిలా...

నాలుగేళ్లుగా ముద్దనాయనపల్లి బీఓలో అప్పనంగా జీతం డ్రా చేస్తున్న ఆ ఉద్యోగి చేయాల్సిన విధులు పెండింగ్‌లో పడిపోయాయి. దీంతో ఆ బీఓను పర్యవేక్షించే నూతిమడుగు ఎస్ఓ పోస్ట్‌మాస్టర్‌కు అనుమానం కలిగింది. అసలు ఎస్ఓ నుంచి బీఓకు వెళ్లాల్సిన బ్యాగులు, బీఓ నుంచి ఎస్ఓకు రావాల్సిన బ్యాగులు ఎందుకు ఆలస్యమవుతున్నాయని, ఏబీపీఎం ఎక్కడున్నాడు..? ఏం చేస్తున్నాడని ఆరా తీస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆ పోస్ట్‌మాస్టర్ విచారణ చేయగా నాలుగేళ్లుగా ఆ పోస్టు ఖాళీగా ఉందని, అయినా నెలనెలా జీతం డ్రా చేస్తున్నట్లు తెలిసింది. ఆయన జరిగిన విషయాన్ని డివిజన్ అధికారులతో పాటు... ఆ శాఖ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లారు.

అంతా వాస్తవమే: అబ్దుల్ ఘని, నూతిమడుగు పోస్ట్‌మాస్టర్




ముద్దనాయనపల్లి బీఓలో ఏబీపీఎం పోస్టులో ఉన్న చంద్రశేఖర్‌రెడ్డి నాలుగేళ్లుగా విధులు నిర్వర్తించడం లేదు. అయినప్పటికీ శాలరీ డ్రా చేస్తున్న విషయం వాస్తవమే. రెండు నెలల నుంచి జీతాన్ని నిలిపేశాం. ఇదే విషయంపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశా. ఆ ఫిర్యాదు ప్రాసెస్‌లో ఉంది. ఉన్నతాధికారుల నుంచి ఏవైనా ఆదేశాలందితే చర్యలు తప్పవు.

రైతును బలిగొన్న అప్పులు


గొల్ల మంజునాథ్ (ఫైల్)

కళ్యాణదుర్గం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కంబదూరు మండలంలోని కురాకులపల్లికి చెందిన రైతు గొల్ల మంజునాథ్ (40) అప్పుల బాధ తాళలేక శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు... మంజునాథకు ఐదెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో టమోటా, మిరప, వేరుశనగ పంటలను సాగుచేశాడు. బోరుబావుల్లో నీరు ఇంకిపోవడంతో సుమారు 11 బోర్లు వేశాడు. ఒక్క బోరులో మాత్రమే రెండున్నర ఇంచుల వరకు నీరు వచ్చేది. ఆ నీటితోనే ఐదు ఎకరాల వరకు పంటలను సాగు చేశాడు. ఈ మధ్యకాలంలోనే అప్పు చేసి ట్రాక్టర్ కూడా తీసుకువచ్చాడు. బయటి వ్యక్తులతో సుమారు రూ.12లక్షలు, ట్రాక్టర్ కోసం బ్యాంకులో రూ.ఏడు లక్షలు, క్రాప్‌లోన్ రూ. రెండు లక్షల వరకు అప్పులు ఉన్నట్లు వారు తెలిపారు. ఈక్రమంలోనే టమోటాకు తెగుళ్లు వ్యాపించి పూర్తిగా నష్టపోయాడు. పంటల సాగుకు, కుటుంబ జీవనానికి చేసిన అప్పులు కుప్పయ్యాయి. దీంతో వీటిని ఎలా తీర్చేదంటూ ప్రతి రోజు భార్య శారద వద్ద ఆవేదన వ్యక్తం చేసేవాడు. ఈక్రమంలోనే అప్పులు తీర్చే మార్గం కానరక, జీవితంపై విరక్తి చెందాడు. భార్యకు చెప్పి తోట వద్దకు వెళ్లాడు. అక్కడే పురుగుల మందు తాగి, ద్విచక్రవాహనంలో ఇంటికి వచ్చి కుప్పకూలిపోయాడు. గమనించిన భార్య గట్టిగా కేకలు వేస్తూ అపస్మారక స్థితిలో ఉన్న భర్త మంజునాథ్‌ను బంధువుల సాయంతో కర్ణాటకలోని బీకేహళ్లికు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం పావగడ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమించినట్లు తెలపడంతో హిందూపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై కంబదూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య శారద, ఐదేళ్ల కుమారుడు దినేష్, మూడున్నరేళ్ల కూతురు వేదశ్రీ ఉన్నారు.

చీనీ టన్ను రూ.27 వేలు



అనంతపురం రూరల్, నవంబరు29(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.27,280 పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్ఠంగా రూ.12,300, సరాసరి రూ.21,400తో అమ్ముడుపోయినట్లు తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 55 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

వైసీపీ కార్యకర్తపై దాడి

పెద్దవడుగూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన వైసీపీ కార్యకర్త బీమునిపల్లి రామచంద్రారెడ్డిపై చిన్నవడుగూరు గ్రామానికి చెందిన చిరంజీవిరెడ్డి, చిరంజీవితోపాటు మరో నలుగురు దాడిచేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన మేరకు మండలకేంద్రం సమీపంలో ద్విచక్రవాహనంపై వెళుతుండగా తనపై హఠాత్తుగా దాడిచేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో హెచ్చెల్సీ కెనాల్‌కు సమృద్ధిగా నీరు వచ్చిందని, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అపరభగీరథుడని కీర్తిస్తూ, జేసీ సోదరులపై అనుచిత వ్యాఖ్యలతో అప్పట్లో ఫ్లెక్సీని రామచంద్రారెడ్డి ఏర్పాటు చేశాడు. ఈక్రమంలోనే ఈ సంఘటన జరిగినట్లు సమాచారం.

ఐదుగురు డీసీలకు పోస్టింగ్

అనంతపురం టౌన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో ఐదుగురు డిప్యూటీ కలెక్టర్ల(డీసీ)కు ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం పెద్దఎత్తున డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్ ఇచ్చారు. ఇందులో అనంతపురం జిల్లాకు ఐదుగురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనంత జిల్లాకు కే.మల్లికార్జునను హెచ్ఎన్ఎస్ఎస్(ఎల్ఏ)కు, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా రామకృష్ణారెడ్డిని, అనంతజిల్లా కోనేరు రంగారావు కమిటీకి తిప్పేనాయక్‌ను, జిల్లా ఆస్పత్రి బయోమెడికల్ డిస్పోజిస్ విభాగానికి మల్లికార్జునరెడ్డిని, హెచ్ఎల్‌సీసీ(ఎల్ఏ)కు జీవీ సుబ్బారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. వీరందరు ఇప్పటివరకు పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న విషయం విదితమే.

మైనార్టీల సమస్యలను పరిష్కరించండి

● **ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్‌కు టీడీపీ నాయకుల వినతి**

అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు29(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో మైనార్టీ సమస్యలను పరిష్కరించాలని జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు ప్రభుత్వ మైనార్టీ ప్రధాన సలహాదారుడు ఎంఏ షరీఫ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని సచివాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఏ షరీఫ్‌ను మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మొహిద్దీన్, టీడీపీ నాయకులు తాజుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లాలో మైనార్టీ విద్యార్థులకు గురుకుల పాఠశాల కలగా మారిందన్నారు. వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గతంలో వచ్చిన నిధులువెనక్కు వెళ్లిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో మైనార్టీ గురుకుల పాఠశాలను నిర్మించి మైనార్టీ విద్యార్థులకు మంచి విద్యనందించాలని కోరారు. ఎంఏ షరీఫ్‌ను కలిసిన వారిలో టీడీపీ నాయకులు గన్నె రఘు హర్షవర్ధన్‌రెడ్డి, కొండూరి పప్పూరి లక్ష్మీనారాయణ ఉన్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

అనంతపురం సెంట్రల్, నవంబరు29(ఆంధ్రజ్యోతి): ఎస్కేయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్ష కేంద్రాలను కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ లోకేష్ తనిఖీ చేశారు. కదిరిలోని పరీక్షా కేంద్రాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఈ లోకేష్ మాట్లాడుతూ వర్సిటీ నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షల ప్రారంభ సమయానికి ఆన్సర్‌షీట్, క్వశ్చన్ పేపర్లు అందజేయాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే విద్యార్థులు వారి భవిష్యత్తును కోల్పోతారని హెచ్చరించారు.


పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డాక్టర్ లోకేష్

అయ్యో.. దేవుడా..


కర్ణాటకలోని పావగడ సమీపంలో బాలుడి మృతదేహం


చేతన్ (ఫైల్)

బాలుడి దారుణ హత్య
కన్నీరుమున్నీరైన తల్లి
ఇక.. ఎవరి కోసం బతకాలంటూ గుండెలు బాదుకున్న వైనం

మడకశిర/మడకశిర టౌన్/రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కుటుంబ తగాదాల కారణంగా వరుసకు మేనమామ.. ఓ పసివాడిని పొట్టన పెట్టుకున్నాడు. మడకశిర మండలంలోని ఆమిదాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న చేతన్(13)ను గురువారం కిడ్నాప్ చేసి, దారుణంగా హత్య చేశారు. కర్ణాటకలోని పావగడ తాలూకా రాజవంతి సమీపంలోని అటవీ ప్రాంతంలో గొంతుకోసి, చంపేశారు. ఈ కేసులో అనుమానితుడు అశోక్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఎస్పీ రత్న తెలిపారు.

పాఠశాల నుంచి కిడ్నాప్

మడకశిర మండలం మరువపల్లికి చెందిన వెంకటేశ్వర్లు, పుష్పలత దంపతులు విభేదాల కారణంగా పన్నెండేళ్ల క్రితం విడిపోయారు. విడాకులు తీసుకున్న తరువాత కుమారుడు చేతన్‌తో కలిసి పుష్పలత అదే గ్రామంలోని పుట్టింట్లో ఉంటోంది. ఆ ఊరికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆమిదాలగొంది జడ్పీ ఉన్నత పాఠశాలలో చేతన్ చదువుతున్నాడు. వెంకటేశ్వర్లు రెండో వివాహం చేసుకున్నాడు. పుష్పలత కియ పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ కుమారుడిని పోషిస్తోంది. ఈ క్రమంలో చేతన్ తాత శ్రీరామప్పకు గురువారం మధ్యాహ్నం ఓ ఫోన్ కాల్ వచ్చింది. 'నీ మనవడిని కిడ్నాప్ చేశాం.. బడిలో ఉన్నాడో.. లేదో చూసుకుని.. ఫోన్ చెయ్..' అని చెప్పి ఫోన్ కట్ చేశారు. దీంతో కంగారుపడిన శ్రీరామప్ప వెంటనే పాఠశాలకు వెళ్లి చూశాడు. మనవడు అక్కడ లేకపోవడంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆరాతీశాడు. గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై తీసుకెళ్లారని తెలియడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శ్రీరామప్పకు వచ్చిన ఫోన్‌కాల్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ నంబర్ ఓ మహిళది అని తెలుసుకుని ఆమెను స్టేషన్‌కు రప్పించారు. చేతన్‌ను వాళ్ల మామ తీసుకెళ్లాడని తోటి విద్యార్థులు చెప్పడంతో అశోక్‌ను అనుమానించి, అదుపులోకి తీసుకున్నారు. తన ఫోన్ ఇప్పించుకుని, ఎవరికో కాల్ చేసిన అశోక్‌ను ఆ మహిళ గుర్తించడంతో పోలీసులు తమదైన శైలిలో విచారించారు. దీంతో చేతన్‌ను హత్య చేసింది తానే అని అశోక్ అంగీకరించినట్లు సమాచారం. చేతన్‌ను పాఠశాల వద్ద నుంచి ఇద్దరు వ్యక్తులు బైక్‌లో తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల పుటేజీ ద్వారా పోలీసులు గుర్తించారు. వారు కిరాయి హంతకులా, అశోక్ స్నేహితులా అన్నది తేలాల్సి ఉంది.


విలపిస్తున్న చేతన్ తాత, బంధువులు

ఎవరీ అశోక్..?

పుష్పలత తల్లి గంగమ్మకు ఓ సోదరి ఉంది. ఆమె కొడుకే అశోక్. పుష్పలతకు తమ్ముడి వరుస, చేతన్‌కు మేనమామ వరుస. పుష్పలత పుట్టింట్లో ఉంటోంది. ఆమెకు భర్త నుంచి భరణం రూపంలో మూడు ఎకరాల పొలం వచ్చినట్లు సమాచారం. దీంతోపాటు నెలకు రూ.3వేలు ఇస్తున్నట్లు తెలిసింది. దీంతోపాటు పుష్పలతకు మరికొన్ని ఆస్తులు ఉన్నాయనీ, వాటి విషయంలో విభేదాలున్నట్లు తెలిసింది. భర్తకు దూరమైన పుష్పలతకు చేతన్ ఒక్కడే వారసుడు. చేతన్‌ను తప్పిస్తే.. ఆస్తి మొత్తం దక్కుతుందని భావించి.. అశోక్ కిడ్నాప్ నాటకం ఆడి ఉంటాడన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ కేసును ఎస్పీ రత్న స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. దర్యాప్తును వేగవంతం చేశారు. బాలుడిని హత్య చేసిన ప్రదేశాన్ని డీఎస్పీ వెంకటేశ్వర్లు, మడకశిర అర్బన్ సీఐ రామయ్య, రూరల్ సీఐ రాజ్‌కుమార్ పరిశీలించారు. హత్యకు ఉపయోగించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

టెక్నికల్ ఎవిడెన్స్‌తో గుర్తించాం: ఎస్పీ

చేతన్ తాత శ్రీరామప్పకు వచ్చిన ఫోన్ కాల్ ఆధారంగా టెక్నికల్ ఎవిడెన్స్‌తో బాలుడి మృతదేహాన్ని గుర్తించామని ఎస్పీ రత్న తెలిపారు. చేతన్‌ను గొంతుకోసి హత్య చేసి, పావగడ సమీపంలోని పులికొండ తండా రైల్వే బ్రిడ్జి వద్ద పడేశారన్నారు. అశోక్‌పై అనుమానం ఉందని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారించి, హంతకులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

గుండె పగిలిన తల్లి..

భర్త నుంచి విడిపోయిన పుష్పలత.. కొడుకును చూసుకుంటూ జీవిస్తోంది. ఒక్కగానొక్క కుమారుడిని హత్య చేయడంతో ఆమె గుండె పగిలేలా రోదించింది. మడకశిర ప్రభుత్వ ఆస్పత్రిలో కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లడిల్లిపోయింది. ఆమెను ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు. ఇక.. ఎవరికోసం బతకాలి అంటూ గుండెలు బాదుకుంది. తాత శ్రీరామప్ప, అవ్వ గంగమ్మ కన్నీరుమున్నీరయ్యారు. బాలుడి హత్యతో గ్రామంలో విషాదం అలుముకుంది. బాలుడి మృతదేహాన్ని చూసేందుకు గ్రామస్థులు, ఆమిదాలగొంది పాఠశాల విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

చేతన్‌ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. శుక్రవారం చేతన్ మృతదేహాన్ని మడకశిర ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ వద్ద ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో ఆయన మాట్లాడుతూ.. చేతన్ కిడ్నాప్, హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వాటికి పాల్పడాలంటేనే భయపడేలా నిందితులకు శిక్ష పడాలన్నారు. బాలుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందనీ, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

రేయ్.. నీ అంతు చూస్తా

వైసీపీ వర్గీయుడి వీరంగం
సీసీరోడ్డు పనుల అడ్డగింత
ప్రశ్నించిన టీడీపీ ఎస్సీసెల్ నాయకుడిపై దాడికి యత్నం
కులం పేరుతో దూషించాడంటూ పోలీసులకు ఫిర్యాదు


పనులను అడ్డుకుంటున్న వైసీపీ వర్గీయుడు (వృత్తంలో)

చెన్నేకొత్తపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): 'రేయ్ ఈ స్థలం నాది. ఇక్కడ సీసీరోడ్డు వేయడానికి వీలు లేదు. వెంటనే పనులు ఆపేసి మర్యాదగా వెళ్లిపో. లేదంటే నీ అంతు చూస్తా' అంటూ వైసీపీ వర్గీయుడు టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు శివపై విరుచుకు పడ్డాడు. అభివృద్ధి పనులు చేస్తుంటే అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించిన శివను కులం పేరుతో దూషిస్తూ దాడికి యత్నించాడు. ఈ సంఘటన చెన్నేకొత్తపల్లిలో శుక్రవారం జరిగింది. స్థానికంగా పెనుకొండకు వెళ్లే రోడ్డు పక్కన శివ గతవారం రోజులనుంచి సీసీరోడ్డు నిర్మాణ పనులను చేయిస్తున్నాడు. ఈ క్రమంలో స్థానిక వైసీపీ వర్గీయుడైన జీ.ఓబిరెడ్డి అలియాస్ ఓబుళపతి అక్కడికి వచ్చి పనులను ఆపమని హుకుం జారీ చేశాడు. ఎందుకు అని శివ ప్రశ్నించగా ఈ స్థలం నాది, నీవు ఇక్కడ రోడ్డు వేయాల్సిన అవసరం లేదు. వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోతే బాగుంటుంది. లేదంటే మీ సంగతి తేలుస్తా అని దురుసుగా వ్యవహరించాడు. వంక స్థలాన్ని నాదని అడ్డుకోవడం ఎంతవరకు సబబని టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు ఓబిరెడ్డిని ప్రశ్నించాడు. ఈ మాటలు వినిపించుకోకుండా తనను కులం పేరుతో దూషిస్తూ దాడికి యత్నించాడని శివ ఆరోపించాడు. ముందు వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని అప్పుడు మీ భరతం పడతామని బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా ఈ విషయాన్ని కవరేజ్ చేయడానికి వెళ్లిన విలేకరులపై సైతం చిందులు తొక్కాడు. చివరికి బాధితుడు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వైసీపీ వర్గీయులు ఇలా దాడులకు తెగబడుతున్నారని టీడీపీ నాయకులు అంకే అమరేంద్ర, యజ్ఞే శంకర్, ముత్యాలప్ప, అమరేంద్రరెడ్డి తదితరులు విమర్శించారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు

సంక్షిప్తం

జీవో 117ను రద్దు చేయాలి



సభ్యత్వ నమోదు చేయిస్తున్న ఉపాధ్యాయులు

తనకల్లు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని నోబుల్ టీచర్స్ అసోషియేషన్ గౌరవాధ్యక్షుడు మురళీధర్ రావు కోరారు. శుక్రవారం తనకల్లులోని ఎమ్మార్సీలో నోబుల్ టీచర్స్ అసోషియేషన్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓలు లలితమ్మ, కల్యాణి, ఉపాధ్యాయులు మురళీధర్‌రావు, శివశంకర్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీగా ఆదినారాయణ

పుట్టపర్తిరూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని మహిళా పోలీసు స్టేషన్ నూతన డీఎస్పీగా ఆదినారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అంతకు మునుపు జిల్లా ఎస్పీ వి.రత్నను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందచేశారు. గతంలో ఈయన ఒంగోలు డీఎస్పీగా విధులు నిర్వర్తించారు. ఇక్కడ డీఎస్పీగా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు రేపల్లెకు బదిలీపై వెళ్లారు.

డాబాల్లో మద్యం తాగితే చర్యలు: ఎస్‌ఐ

తనకల్లు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని డాబాలు, హోటళ్లలో మద్యం తాగినా, తాగించినా యజమానులతో సహా అందరిపై కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ గోపి హెచ్చరించారు. శుక్రవారం రాత్రి చీకటిమానుపల్లి, కొక్కంటిక్రాస్, తనకల్లు ప్రాంతాల్లోని డాబా హోటళ్లనుఆయన తనిఖీ చేశారు. మద్యం సేవిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతోపాటు పోలీసు సిబ్బంది ఉన్నారు. .

గుండెపోటుతో సర్వేయర్ మృతి

ధర్మవరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సాయినగర్‌కు చెందిన బెస్తరవి కుమారుడు బెస్త రాఘవ(30)గుండెపోటుతో గురువారం రాత్రి మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. రాఘవ తన స్నేహితులతో కలిసి కర్ణాటలోని గోకర్ణ పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరిగి ధర్మవరంకు కారులో బయలు దేరాడు. దారి మధ్యలో గురువారం రాత్రి ఫిట్స్ రావడంతోపాటు ఛాతిలో నొప్పి రావడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. రాఘవ లైసెన్స్ సర్వేయర్‌గా కొనసాగుతున్నాడు. మృతుడికి భార్య అంజలి ఉన్నారు.

ఏఎస్ఐకి సన్మానం

నల్లమాడ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): నల్లమాడ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి పొందిన సత్యనారాయణను ఎస్సీ కాలనీవాసులు శుక్రవారం సన్మానించారు. ఆయనను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కండక్టర్ నరసింహులు, మాజీ డీలర్ రాము, ఆంజనప్ప, రామాంజి, రామమూర్తి పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాల తనిఖీ



ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ వీఎస్ఎస్ శర్మ

కదిరి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆధార్ కేంద్రాలను ఆర్డీఓ వీఎస్ఎస్ శర్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఆధార్‌లో మార్పులకు అధిక ధరలు తీసుకోకూడదని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఫీజులు తీసుకోవాలన్నారు. ఎవరైనా అధిక డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హంద్రీనీవా నీటితో చెరువులు నింపండి



నిరసన తెలుపుతున్న జలసాధన సమితి సభ్యులు

పుట్టపర్తి టౌన్, నవంబరు 29(ఆంధ్ర జ్యోతి): హంద్రీనీవా నీటితో జిల్లాలోని హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజక వర్గాల చెరువులను నింపాలని ఉమ్మడిజిల్లా జనసాధన సమితి సభ్యులు కలెక్టర్ టీఎస్ చేతన్‌ను కోరారు. జలసాధన సమితి సభ్యులు గంగిరెడ్డి, సిద్దారెడ్డి, శ్రీనివాసులు, నవీన్, విజయ్ తదితరులు శుక్రవారం కలెక్టర్‌కు వినతపత్రం అందించారు. వారు మాట్లాడుతూ గొల్లపల్లి రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీరు ఉన్నప్పటికి మడకశిర బ్రాంచ్ కెనాలకు పలుచోట్ల గండ్లు పడడం వల్ల సరఫరా కాలేదన్నారు. హంద్రీనీవా కాలువ పలుచోట్ల ముళ్లకంపలతో కూరుకుపోయి నీటితరలింపు సామర్థ్యం తగ్గిపోతోందన్నారు. హంద్రీనీవా కాలువ మరమ్మతులకు నిధులు మంజూరు చేసి, చెరువులకు నీరు మళ్లించి ప్రజల దాహార్తిని తీర్చడంతోపాటు సాగుకు అవకాశం కల్పించాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ధర్మవరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): అనంతపురంలో గత నెల 28వ తేదీన ఇండోర్‌స్టేడియంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థి అతికా శనివారం, డిసెంబరు 1తేదీల్లో నంద్యాల డీఎస్ఏ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి అండర్-14 టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొంటుందని పేర్కొన్నారు. ఈ విద్యార్థినిని శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి నుంచి పింఛన్ల పంపిణీ

గాండ్లపెంట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా శనివారం నుంచి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 1 ఆదివారం రావడంతో, ముందస్తుగా ప్రభుత్వం పింఛన్లు అందచేస్తోందన్నారు. లబ్ధిదారులు పింఛన్లు పొందాలని పేర్కొన్నారు.

జూనియర్ కళాశాల ప్రారంభం ఎప్పుడో..?

● పూర్తికాని భవన నిర్మాణాలు ● విద్యార్థులకు తప్పని ఎదురుచూపులు



అసంపూర్తిగా ఇంటర్ కళాశాల భవనం, మందుబాబులకు నిలయంగా మారిన దృశ్యం

గాండ్లపెంట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జూనియర్ కళాశాల ఎప్పుడు ప్రారంభస్తారోనని గాండ్లపెంట మండల విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేశారు. దీంతో మారుమూల గ్రామాల పేద విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు. 2024-25లో ఇంటర్ తరగతులు ప్రారంభిస్తామని విద్యాశాఖ అధికారులు హడావిడి చేశారు. అధ్యాపకులను నియమించకపోవడం, భవన నిర్మాణాలు పూర్తికాకపోవడంతో గత ప్రభుత్వం ఇంటర్ ప్రవేశాలను నిలిపివేసింది. మండల వ్యాప్తంగా ఈ ఏడాది గాండ్లపెంట ఉన్నత పాఠశాలలో 124 మంది, కటారుపల్లిలో 25, రెక్కమాను 22, నీరుకుంట్లపల్లి 11, తుమ్మలబైలు 7, కస్తూరిబా 38 మంది, ప్రైవేటు పాఠశాలల్లో 68 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. ఇంటర్ కళాశాల ప్రారంభిస్తే వీరందరికి అనుకూలంగా ఉంటుంది.

రూ.1.10 కోట్లతో భవనాలు

గాండ్లపెంటలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 2019-20లో నాబార్డు నిధుల కింద రూ. 1.10 కోట్లతో ఐదు తరగతి గదులతో కళాశాల భవన నిర్మాణం చేపట్టారు. ఇప్పటికి ఐదు సంవత్సరాలు గడిచింది. అధ్యాపకులను ఎంపిక చేయకపోవడం, నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో కళాశాల ప్రారంభం కాలేదు. వచ్చేయేడాది విద్యాసంవత్సరానికైనా ప్రభుత్వం ఇంటర్ విద్యను ప్రారంభిస్తుందని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవనాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. వీటికి సంరక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. మందుబాబులకు నిలయంగా మారింది. భవనానికి ప్రధాన ద్వారం కూడా లేదు. నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేసినట్లు తెలుస్తోంది. గ్రీన్‌బోర్డులు, విద్యుత్ పరికరాలు అమర్చాల్సి ఉంది. నిధులు వస్తే పనులు చేస్తామని కాంట్రాక్టర్లు అధికారులకు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి, కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

అనుమతుల కోసం ఎదురు చూస్తున్నాం : సిద్దారెడ్డి, హెచ్ఎం

ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న ఇంటర్ భవనాల నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. భవనాల నిర్మాణం పూర్తి చేసి అనుమతులు ఇస్తే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులుప్రారంభిస్తాం.

మానవత్వంతో సేవలు అందించాలి: కలెక్టర్



భవిత కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ చేతన్

ధర్మవరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మానవతా దృక్పతంతో సేవలందించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో కలెక్టర్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా కొత్తపేటలోని విభిన్నప్రతిభావంతుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి ఎంతమంది దివ్యాగంలు ఉన్నారు..? వారికి సరైన భోజనం ఇస్తున్నారా..? మంచి విద్యనందిస్తున్నారా..? తదితర వివరాలను అక్కడున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. మానవత్వంతో వారికి సేవలు చేయాలని సూచించారు. ఈ క్రమంలో మోక్షిత అనే దివ్యాంగురాలి అభ్యర్థన మేరకు పుట్టిన రోజు సందర్భంగా కలెక్టర్ కేక్‌కట్ చేయించారు. అక్కడి నుంచి గుట్టకిందపల్లిలోని పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. అక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గదులను పరిశీలించారు. అనంతరం కళాశాలలో రికార్డులను పరిశీలించారు. స్కిల్ హబ్‌లో శిక్షణను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం మార్కెట్ యార్డులోని గోదాములో ఉన్న ఈవీఎం, వీవీ ప్యాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

7న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం: డీఈఓ



విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో వెబ్‌మీటింగ్‌లో పాల్గొన్న డీఈఓ తదితరులు

కొత్తచెరువు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబరు 7న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప తెలిపారు. శుక్రవారం విద్యాశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ శాఖ అధికారులతో వెబ్ మీటింగ్‌ను నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందులో విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులతో ఏవిధంగా ప్రవర్తిస్తున్నారు, సక్రమంగా చదువుతున్నారా లేదా అన్న వివరాలను తెలుసుకునేందుకు సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. పండుగ వాతావరణంలో సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సమావేశానికి వార్డు సభ్యుల నుంచి పార్లమెంట్ సభ్యుల వరకు పాల్గొనేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈఓ చెప్పారు. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, అభివృద్ధికి దోహద పడే పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములు చేయాలని తెలిపారు.

ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న డాక్టర్ హుస్సేన్

కదిరి అర్బన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన ముగ్గులను ఆసుపత్రి సూరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, డాక్టర్ హేమత్‌కుమార్ పరిశీలించారు. మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనిబరచినవారిని ఎంపిక చేసి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు డిసెంబర్ 1న ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ వెంకటేశ్వరచౌదరి, రాజేష్‌బాబు పాల్గొన్నారు.

గురుజాడకు ఘనంగా నివాళి



మాట్లాడుతున్న పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు

ధర్మవరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయిత గురుజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా కార్యదర్శి నాగమణి, కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గురజాడ అప్పారావు తమ రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించారని, ప్రజలందరికి అర్థమయ్యేలా వాడుక భాషలో కన్యాశుల్కం, పూర్ణమ్మ, దిద్దుబాటు ఇలా అనేక రచనలు చేశారని తెలిపారు. దేశం అంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని తన రచనల ద్వారా రాసిన వ్యక్తి గురుజాడ అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్, హరి తదితరులు పాల్గొన్నారు.

రహదారులు సరే.. బస్సులేవీ..?

● ఆటోల్లోనే ప్రయాణం
● ప్రమాదాలతో సతమతం
● పట్టించుకోని అధికారులు



నల్లమాడ నుంచి దొన్నికోట డబుల్‌రోడ్డు, ఆటో కోసం వేచి చూస్తూ.. ఒకే ఆటోలో కిక్కిరిసి వెళ్తున్న విద్యార్థులు

నల్లమాడ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): గ్రామాలు, పట్టణాలకు రహదారులు ఏర్పాటు చేసిన పాలకులు బస్సులు వేయడం మరిచారని ప్రయాణికులు మండిపడుతున్నారు. నల్లమాడ నుంచి రూ. కోట్లు వెచ్చించి చాలా వరకు డబుల్ రోడ్లు వేశారు. ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆటోల ప్రయాణం ప్రమాదకరమని ఆర్టీసీ అధికారులు సభలు, సమావేశాల్లో ప్రజలను హెచ్చరిస్తుంటారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడపకుండా ఉపన్యాసాలు ఇస్తే ఉపయోగమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఆటోలో ప్రయాణం ఇబ్బందికరంగా ఉంటుందని తెలిసినా చేయలేక తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక లోడు, అధిక వేగంతో ఆటోల ప్రయాణం ప్రమాదరకంగా ఉండడతో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. నల్లమాడ నుంచి కదిరి ప్రధాన రహదారి వరకు పుట్టపర్తి డిపో బస్సులు తిరుగుతున్నాయి. ఈ రోడ్డు తప్ప నల్లమాడనుంచి మలకవేమల వరకు డబుల్‌రోడ్డు ఉన్నా, ఒక్క ఆర్టీసీ బస్సు కూడా తిరగడంలేదు. ఈ రోడ్డు 23 కిలో మీటర్లు ఉంది. నల్లమాడ నుంచి దాదాపు పది గ్రామాలు మలకవేమల వరకు వస్తాయి. అయినా ఆర్టీసీ బస్సు నడవలేదు. గతంలో కంకర రోడ్డు ఉన్న సమయంలోనే కదిరి నుంచి మలకవేమల మీదుగా నల్లమాడకు ఏడు సింగల్స్ ఒక బస్సు, నాలుగు సింగల్స్ మరో బస్సు తిరిగేవి. లక్షలు వెచ్చించి డబుల్ రోడ్డు వేసినప్పటినుంచి ఇప్పటి వరకు ఆ రోడ్డులో ఒక్క బస్సు కూడా నడపడంలేదు. నల్లమాడ నుంచి మలకవేమల వరకు బస్సులు నడిపితే అనంతపురం వెళ్లి రావడానికి మండల వాసులకు సులువుగా ఉంటుంది. అనంతపురం పనిమీద వెళ్లిన ప్రయాణికులు సాయంత్రం తిరిగి మలకవేమలకు వచ్చి బస్సు దిగితే ఆ సమయంలో ఆటోలు లేక ఇబ్బంది పడుతున్నారు. దీంతో కదిరికి వెళ్లి, అక్కడి నుంచి నల్లమాడకు రావాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. ఆర్టీసీ బస్సులు నడిపితే ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా సులువుగా గమ్యానికి చేరుకోవచ్చని గ్రామీణులు అంటున్నారు. నల్లమాడ నుంచి ఓడీసీ వరకు డబుల్‌రోడ్డు వేశారు. ఈరోడ్డు గుండా పది గ్రామాలు ఉన్నా ఒక్క బస్సు కూడా నడపడం లేదు. గతంలో ఈరోడ్డు సరిగా లేనప్పడు రెండుమూడు బస్సులు తిరిగేవి. పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రానికి ఓడీసీ, అమడగూరు మండలాల నుంచి రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నల్లమాడ నుంచి ఓడీసీ, అమడగూరు వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. నల్లమాడనుంచి దొన్నికోట మీదుగా దాదాపు 10 గ్రామాలున్నాయి. ఈ రోడ్డుకూడా డబుల్ రోడ్డు అయింది. గతంలో మూడు బస్సులు తిరిగేవి. ప్రస్తుతం ఈరోడ్డు కూడా ఆటోల్లో ప్రయాణం తప్పడంలేదంటున్నారు. గతంలో అనంతపురం నుంచి మలకవేమల, నల్లమాడ, కొండకమర్ల, ఓడీసీ, అమడగూరుకు ఒక బస్సు నడిచేది. ఆ సర్వీసును కూడా రద్దు చేశారు. ఇప్పటికైనా పుట్టపర్తి, కదిరి ఆర్టీసి డిపో ఉన్నతాధికారులు ఈ రోడ్లను పరిశీలించి, ఆటోలను నియంత్రించి బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే అత్తార్ అనుచరుడి

కుటుంబంపై చీటింగ్ కేసు



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న షామీర్

తనకల్లు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కదిరి మండలంలోని సున్నపుగుట్టతండాకు చెందిన సోమ్లానాయక్, అతడి కుమారుడు బాలాజీ నాయక్, అతడి భార్యపై చీటికింగ్ కేసు నమోదు చేసినట్లు తనకల్లు ఎస్ఐ గోపి తెలిపారు. తనకల్లు మండలం టి.సదుం గ్రామానికి చెందిన షామీర్ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా ముఖ్య అనుచరుడైన సున్నపుగుట్టతండాకు చెందిన సోమ్లానాయక్ 2018లో షామీర్, స్నేహితుడు ఖాజీపీర్ వద్ద సున్నపుగుట్టతండా సమీపంలో రింగ్‌రోడ్డు వద్ద ఒకొక్కరికి రెండున్నర సెంట్ల చొప్పున రెండు ప్లాట్లు ఇప్పిస్తానని తెలిపారు. ఈ మేరకు ఒక్కొక్కరి నుంచి రూ. 2 లక్షల వంతున రూ. 4 లక్షలు నగదు తీసుకున్నారు. ఇంతవరకు ఎలాంటి ప్లాట్లు ఇప్పించకుండా మోసం చేశారు. షామీర్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ డబ్బులు లేక సోమ్లానాయక్ వద్ద తన ఇంటి పత్రాలను తాకట్టుపెట్టి రూ.2 లక్షలు నగదు తీసుకున్నారు. షామీర్ తిరిగి రూ. 2 లక్షల నగదు, వడ్డీతోసహా సోమ్లానాయక్‌కు చెల్లించారు. ఇంటి పత్రాలు ఇవ్వాలని కోరగా.. సోమ్లానాయక్ అతడి కుమారుడు బాలాజీనాయక్, అతడి భార్య ముగ్గురు కలిసి చంపుతామని బెదిరించినట్లు షామీర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు వారిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉద్యోగుల సేవలే శాశ్వతం: ఎస్పీ



ఉద్యోగ విరమణ చేసిన ఏఆర్ ఏఎస్ఐని సన్మానిస్తున్న ఎస్పీ రత్న

పుట్టపర్తిరూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు పదవీ విరమణ సాధారణమని, సర్వీసులో మనం చేసిన సేవలే శాశ్వతమని ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాయంలో ఏఆర్ ఏఎస్ఐ షామీర్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన ప్రతిఒక్కరూ పదవీ విరమణ చేయడం సాధారణం అన్నారు. అందులోనూ పోలీసుశాఖలో చేరిన ప్రతిఒక్కరూ తాము సర్వీసులో ప్రజలకు అందించిన సేవలే శాశ్వతంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎస్బీ సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా



మోటుమర్లలో సభ్యత్వాలు చేయిస్తున్న టీడీపీ నాయకులు

ధర్మవరం రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా ఉంటుందని మాజీ ఎంపీపీ మద్దిలేటి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మోటుమర్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.100తో సభ్యత్వం నమోదు చేసుకుంటే బీమా వర్తిస్తుందన్నారు. ఏ పార్టీ కూడా కార్యకర్తలను ఆదుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేయలేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమణ, శ్రీనివాసులు, అశ్వర్థనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : మండల వ్యాప్తంగా టీడీపీ సభ్యత్వాలు జోరందుకున్నాయి. మండలంలోని వేమారెడ్డిపల్లిలో శుక్రవారం టీడీపీ సభ్యత్వ నమోదును చేపట్టారు. సభ్యత్వం కోసం రూ.100 చెల్లిస్తే వచ్చే బీమా ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నిజాం, తుమ్మల మహబూబ్‌బాషా, జొలి బాబా, గోపీనాథ్‌రెడ్డి, వెంకటరంగారెడ్డి, ఖాజీ సాధిక్, సుధాకర్, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

ఆధార్ సెంటర్ తనిఖీ


ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఓ సుమతి

గోరంట్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మండల కాంప్లెక్సువద్దగల ఆధార్ కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి డీపీఓ సుమతి శుక్రవారం తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపార్ కార్యక్రమంపై ఆధార్ కేంద్రం నిర్వాహకులు, లబ్దిదారులులతో మాట్లాడారు. మలసముద్రం గ్రామానికి చెందిన సీమలోళ్ల శంకరప్ప కుమార్తె శైలజ ఇంటిపేరు మార్పుకోసం ఫిర్యాదు చేయడంతో వెంటనే ధ్రువప్రతంలో సరిచేయాలని డీపీఓ ఆదేశించారు. మండలంలో 129 పాఠశాలలకుగాను 1నుంచి ఇంటర్‌వరకు మొత్తం 11,779మంది విద్యార్థులుండగా, ఇప్పటివరకు 8,725మంది ధ్రువపత్రాలు సరిచేయడం పూర్తి అయిందని, డీపీఓ తెలిపారు. ఇంకా 3,054మంది ఆపార్ కార్డులను సరిచేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా 9వతరగతినుంచి ఇంటర్, మధ్య తరగతులకు సంబంధించిన విద్యార్థుల సమస్యలే అధికంగా ఉన్నాయన్నారు. ఆమెతోపాటు ఎంపీడీఓ నరేంద్రకుమార్, ఎంఇఓ గోపాల్, ఇఓఆర్‌డి శివన్న ఉన్నారు.

ఆలయానికి గోపుర కలశం

పరిగి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కాలువపల్లి గ్రామంలోని అభయాంజనేయస్వామి దేవస్థానం ఆవరణంలో నూతనంగా నిర్మించిన నవగ్రహ ఆలయానికి బీజేపీ మండల కన్వీనర్ బంగారుచంద్ర శుక్రవారం గోపుర కలశాన్ని కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో కృష్ణాచారి, ఆనందచారి, వేణు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత ముఖ్యం


విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

పరిగి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఇండియన్ డిజైన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యక్తిగత పరిశుభ్రతపై ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గార్మెంట్స్ వైద్యాధికారి యాస్మిన్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత శుభ్రతపై పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల మైదానంలో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి గార్మెంట్స్ యాజమాన్యం తరుపున గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృపాసత్యరాజ్, వైద్యాధికారి నవీన, అనూష, గార్మెంట్స్ బృందం సురేష్, గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ముద్దిరెడ్డిపల్లి విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

హిందూపురం అర్బన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ముద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్నట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం సుధామణి, పిడి సురేష్‌లు పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 20 వతేదీ వరకు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు ఉత్తర్‌ప్రదేశ్ బరేలీలో జరిగాయని ఆ క్రీడలలో 9వ తరగతి విద్యార్థి గోకుల్‌చరణ్‌నాయక్ పాల్గొన్నారన్నారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరిగిన జాతీయస్థాయి కుస్తీ పోటీల్లో శ్రీ చరణ్ పాల్గొన్నారన్నారు. 8వ తరగతి చదువుతున్న శోభన్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రెండవస్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను పాఠశాల కమిటీ చైర్మెన్ ప్రకాష్, గ్రామస్తులు అభినందించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు స్థల పరిశీలన

సోమందేపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరుపయోగంగా ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి హరిక్రిష్ణ జిల్లా ఉద్యోగ కల్పన అధికారి రాయప్పరెడ్డి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సవిత ఆదేశాల మేరకు స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ఐటీఐని నిర్వహించడానికి స్థల పరిశీలనకు వచ్చామన్నారు. ఈదిశలో నిరుపయోగంగా ఉన్న హాస్టల్ భవనాలను సందర్శించి స్థలాన్ని పరిశీలించామన్నారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి అంజనేయులు, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణ, కన్వీనర్ సిద్దలింగప్ప పాల్గొన్నారు.

వైసీపీ మీడియా కో ఆర్డినేటర్‌గా ప్రణయ్

హిందూపురం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): హిందూపురం నియోజకవర్గ వైసీపీ మీడియా కోఆర్డినేటర్‌గా నడ్డపల్లికి చెందిన ప్రణయ్‌రెడ్డిని నియమించినట్లు వైసీపీ ఇన్‌చార్జ్ దీపిక తెలిపారు. ఆరు సంవత్సరాలుగా మీడియా కోఆర్డినేటర్‌గా ప్రణయ్‌రెడ్డి కొనసాగుతున్నాడు. దీంతో మరోసారి కూడా ఆయనకు అవకాశం ఇచ్చినట్లు దీపిక తెలిపారు.

గర్భిణులకు అన్నదానం

సోమందేపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి) గర్భిణులు, బాలింతలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తొగటవీర క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు సీసీ హరి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడంవల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పరీక్షల కోసం మండల కేంద్రానికి వచ్చే వారికి తమ కమిటీ తరుపున పౌష్టికాహారాన్ని అందజేసేందుకు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఓంకార్, సిబ్బంది, కమిటీ సభ్యులు ఎగువింటి రామాంజి, పల్లా నరసింహ, అమర్నాథ్, గట్టు రవీంద్ర, రంగనగోపాల్, పామిశెట్టి ఈశ్వర్, రంగన గంగాధర్‌తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగం చెత్త సంపద కేంద్రం



● రహదారుల పక్కనే వ్యర్థాలు
● దుర్వాసనతో ప్రజల అవస్థలు

లేపాక్షి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో లక్షలాదిరూపాయలు వెచ్చించి చెత్త సంపద కేంద్రాలను ప్రభుత్వం గతంలోనే నిర్మించింది. చెత్త సంపద కేంద్రాలను వైసీపీ ప్రభుత్వం హయాంలో పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మందుబాబులకు నిలయాలుగా మారాయి. ఇది గ్రామాలకు చివరగా ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మండలంలో 12పంచాయతీల్లో 12చెత్తసంపద తయారీ కేంద్రాలుండగా ఒకటి కూడా మనుగడలో లేదు. లక్షలాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం కావడంపై ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ చెత్త సంపద కేంద్రాల్లో గ్రామంలో ఉన్న చెత్తాచెదారాన్ని గ్రీన్ అంబాసిడర్ల ద్వారా సేకరించి రిక్షాలద్వారా కేంద్రాలకు తరలిస్తారు. దానిని ఎరువుగా తయారుచేసి వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయతీలకు ఖర్చుపెట్టడమే వీటి ముఖ్య ఉద్దేశ్యం. అయితే వైసీపీ ప్రభుత్వం చెత్తసంపద కేంద్రాల గురించి పట్టించుకోలేదు. ఫలితంగా గ్రామాల్లో సేకరించిన చెత్తాచెదారం రోడ్డుపక్కనే వేయడంతో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది, సర్పంచులు చెత్త సంపద కేంద్రాలపై దృష్టిసారించి వాటిని మనుగడలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుత సీఎం ఆధ్వర్యంలో గతంలో గ్రామమంతటికీ భారీగా బయోగ్యాస్ ప్లాంటులను ఏర్పాటుచేసి వినియోగంలోకి తెచ్చారు. అలాగే గ్రామాల్లోని ఈ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావల్సి ఉంది.

త్వరలో అన్నీ పనిచేసేలా చేస్తా


నరసింహమూర్తి, ఎంపీడీఓ

మండల వ్యాప్తంగా ఉన్న చెత్తసంపద కేంద్రాలను వెంటనే మనుగడలోకి తీసుకొస్తాం. పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలుఇచ్చి గ్రామాల్లో సేకరించిన చెత్తను కేంద్రాలకు తరలించి వాటిని ఎరువుగా మార్చి విక్రయించేలా చర్యలు తీసుకుంటాం.

అడుగడుగునా అడ్డంకులే..


వాహనాల రద్దీతో గందరగోళంగా మారిన ట్రాఫిక్

గోరంట్లలో గందరగోళంగా ట్రాఫిక్

గోరంట్ల, నవంబరు29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జటిలమవుతున్నా, సంబంధితాధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపస్తున్నాయి. గోరంట్ల నడిబొడ్డున ప్రధాన రహదారి మలుపులతో వాహనాల రాకపోకులకు తీవ్ర అవరోధం కలిగిస్తోంది. చెన్నై, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలనుంచి బెంగూళురు, హిందూపురం, పెనుకొండ కియాపరిశ్రమకు వెళ్లడానికి గోరంట్ల కేంద్రబిందువుగా ఉంది. యంత్రసామాగ్రి, సిమెంటు, తదితర ముడిసరకులు భారీ వాహనాల్లో తరలిస్తుంటారు. ఈవాహనాలు పట్టణంలో నుంచి వెళ్లకుండా పగటిపూట దారి మళ్లించి గతంలోనే పోలీసులు చర్యలు చేపట్టారు. అలాగే ప్రతిరోజు వందల సంఖ్యలో బస్సులు, కారులు, ఇతర వాహనాలు కియా వాటి అనుబంధ పరిశ్రమల కోసం పనిచేసే సిబ్బందిని తీసుకెళ్లే బస్సులు నిరంతరం సంచరిస్తుంటాయి. దీంతో ట్రాఫిక్ సమస్య ప్రజలకు తీవ్రమైంది. ప్రస్తుతం పట్టణ జనాభా 30వేలకు చేరడంతోపాటు ప్రధాన రహదారి జీనవాండ్లపల్లి వద్దనుంచి గుమ్మయ్యగారిపల్లి వరకు విస్తరించింది. దారికిరువైపులా దుకాణాలు, హోటల్స్, వ్యాపార సంస్థలు అధికం కావడంతో ట్రాఫిక్ సమస్య జటిలమైంది. రోడ్డు ఇరుకుగా ఉండడంతో దుకాణాల ముందే వాహనాలు నిలపడం, ఎగుమతులు, దిగుమతులు చేస్తుండడతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. స్థానికుల వాహనాల సంఖ్య పెరగడం, తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ పలువురు మృత్యువాత పడగా, పలువురు గాయపడుతున్నారు. ఈయేడాది సెప్టెంబర్ 23న గాంధీ సర్కిల్ వద్ద భార్యభర్తలు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా లారీ ఢీకొని వేదవతి (35) అక్కడికక్కడే మృతిచెందారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, మాలగుండ్ల శంకర్‌నారాయణ రోడ్డు భవన శాఖల మంత్రి కావడంతో గోరంట్ల ప్రధాన రహదారిని విస్తరించి, బటర్‌పై దీపాలతో సుందరీకరణ చేస్తారని నాయకులు గొప్పగా చెప్పుకున్నారు. నామమాత్రంగా అయినా ఆదిశగా అడుగువేయలేదు.

సిబ్బందిలేక ట్రాఫిక్ నియంత్రించలేకపోతున్నాం: సీఐ శేఖర్, గోరంట్ల

గోరంట్ల అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో తగినంత సిబ్బంది లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలపై దృష్టిసారించాలేదు. దీనికి తోడు ఇతర ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల బందోబస్తుకు తరచూ వెళ్లాల్సివస్తోంది. సిబ్బంది సమకూరిన వెంటనే కొంతమందిని ట్రాఫిక్ నియంత్రణకు కేటాయించి, సమస్య పరిష్కరిస్తాం.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి

పెనుకొండ రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండంపల్లిలో శుక్రవారంఓహెచ్‌ఆర్ ట్యాంకు భూమిపూజ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా రాంపురంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పరిశీలించారు. వైసీపీకి, తెలుగుదేశం ప్రభుత్వానికి ఈ పనులే నిదర్శనమన్న మంత్రి రాంపురంలో సీసీరోడ్డుపై నుంచుకుని సెల్ఫీ దిగారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న సవిత

పెనుకొండ టౌన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారికి అండగాఉండేందుకు వీలుగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత అందజేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆరుగురు బాధితులకు రూ.6,87,744లుఅందజేశారు. ఇందులో ప్రసాద్‌కు రూ.2,58,617, రామస్వామి రూ.93010, సురేష్, రూ.1,33,062, గంగాధర్ రూ.30,785, రామక్క రూ.30వేలు, బెస్తబాబుకు రూ.1,42,290 అందజేసినట్లు తెలిపారు.

పెద్దన్నకు మాతృవియోగం

పెనుకొండ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): సీపీఎం పార్టీ అనుబంధ సంస్థ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి పెద్దన్న మాతృమూర్తి గంగమ్మ(80) అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె స్వగ్రామం తిమ్మాపురంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గసభ్యుడు రాంభూపాల్, జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్, జిల్లా కమిటీసభ్యుడు దిల్షాద్, పెద్దన్న, సీపీఎం పార్టీ జిల్లా ఆఫీస్‌కార్యదర్శి సిద్దు, తదితరులు సంతాపం తెలిపారు.

బీకేఎంయూ కార్యవర్గం ఎంపిక


అధ్యక్షకార్యదర్శులు

సోమందేపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి) :సీపీఐ అనుబంధ సంఘం బీకేఎంయు సత్యసాయి జిల్లానూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నట్లు నాయకులు బాలస్వామి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, కార్యదర్శి కేశవరెడ్డిలు కార్యవర్గాన్ని ఎంపిక చేశారన్నారు. అధ్యక్షులుగా కుళ్లాయప్ప, కార్యదర్శిగా బాలస్వామిని ఎన్నుకున్నారు.

మడకశిరను ఆదర్శవంతంగా మారుస్తా

● ఎమ్మెల్యే ఎంఎస్ రాజు
● అగళి తహసీల్దార్ కార్యాలయం తనిఖీ


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

అగళి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మడకశిర నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే, టీడీపీ బోర్డ్‌మెంబర్ ఎంఎస్ రాజు పేర్కొన్నారు. అగళి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఇప్పటికే అగళి మండలానికి రూ.3కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. గ్రామాల్లో, మండలాల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకుంటానన్నారు. స్మశానవాటికకు భూములులేని గ్రామాలకు భూమిని కేటాయించాలన్నారు. తహసీల్దార్ భవనం వర్షం వస్తే జలమయంగా మారుతోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే పంచాయతీరాజ్ ఏఈ అభిజిత్‌ని పిలిపించి ఎస్టిమెట్ వేయాలని సూచించారు. కెంకెర గ్రామానికి రోడ్డు వేయాలని బియ్యం తోలడానికి లారీ కూడా రావడానికి ఇబ్బందిగా ఉందని ఆగ్రామస్థులు కోరారు. అనంతరం అగళికి సంబంధించిన పలు సమస్యలను జెడ్పీటీసీ ఉమేష్‌తోపాటు నాయకులు, ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కసాపురం రామనపల్లి, గ్రామాలలో జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా జరుగుతున్న సీసీరోడ్డను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఉమేష్, తహసీల్దార్ సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ గుర్రన్న, సీఎస్‌టీటీ భాగ్యలక్ష్మీ, మండల క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, కన్వీనర్ కుమారస్వామి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, కిష్టప్ప, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవికుమార్, వాసుదేవరావు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

రొళ్ల(ఆంధ్రజ్యోతి): రొళ్ల మండలం హలికుంట గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు శుక్రవారం తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకొన్నారు. విద్య, భోజనం తదితర వాటిపై ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మైలారప్పకు స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మైలారప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్, నవంబరు, 29 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజంలో సైబర్ నేరస్తుల చేతుల్లో చిక్కి యువత ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారిపట్ల అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదుల బృందం విద్యార్థులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రతగి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సామాజిక మాధ్యమాల దుర్వినియోగం, యువతపై సైబర్ నేరాల ప్రభావం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌లకు వచ్చే అనవసర, నిరుపయోగ లింక్‌లు ఓపెన్ చేయరాదన్నారు. వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్‌లకు వచ్చే లింక్‌లు ఓపెన్ చేయడంతో అనేక ప్రమాదాలబారిన పడుతున్నారన్నారు. డిజిటల్ అరెస్టుల పేరుతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి ఇబ్బందులు వచ్చినపుడు తల్లితండ్రులకు, పోలీసులకు తెలియజేసి ప్రమాదాలనుండి బయటపడాలన్నారు. కార్యక్రమంలో మాజీ పిపి రాజశేఖర్, అడిషినల్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీనివాసరెడ్డి, ఏపిఎస్ ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ సిద్దు, అదనపు గవర్నమెంట్ ప్లీడర్ సుదర్శన్, న్యాయవాదులు సంతోషిణి, కళావతి, అధ్యాపకులు యశోదాదేవి, హేమా, మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులుపాల్గొన్నారు.

హక్కులు, బాధ్యతలు.. రెండూ ముఖ్యమే

● స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు

పెనుకొండ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయులకు హక్కులు, బాధ్యతలు రెండు కళ్లలాంటివని హక్కుల కోసం పోరాడుతూ బాధ్యతలను సక్రమంగా నిర్వహిద్దామని ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులుపేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాడిశెట్టి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. బడి, బాధ్యత, భవిష్యత్తు నినాదంతో మన సంఘం ముందుకెళ్తుందన్నారు. మన బాధ్యతలను సక్రమంగా నిర్వహిద్దామన్నారు. యాప్‌లు, గూగుల్ షీట్స్ అపార్‌వంటి పనులతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని హరించడం తగదన్నారు. బోధనేతర పనులు తగ్గించాలన్నారు. ప్రాథమిక పాఠశాల మనుగడకు గొడ్డలిపెట్టుగా ఉన్న 117జీఓను రద్దుచేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. కూటమిప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడి వెంటనే మధ్యంతర భృతి కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కృష్ణానాయక్, అధ్యక్షులుగా మారుతిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరేష్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మక్కిశెట్టికుమార్, ప్రధాన కార్యదర్శిగా పూజారి జయక్రిష్ణ, సంయుక్త కార్యదర్శిగా విశ్వ మోహన్‌రెడ్డి, కోశాధికారిగా ప్రదీప్‌కుమార్‌తోపాటు ఏడుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య, మారుతిప్రసాద్, జయక్రిష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు

ఘనంగా కనకదాస జయంతి


కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ

చిలమత్తూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కనకదాస 537 జయంతి వేడుకలను పెద్దన్నపల్లి గ్రామస్థులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హిందూపురం ఎంపీ పార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా కురుబ కుల మహిళలు గ్రామంలో వెలసిన రాముని ఆలయానికి జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పార్థసారధి మాట్లాడుతూ కురుబల ఆరాధ్య దైవం కనకదాస అని, ఆయన అడుగుజాడల్లో యువత నడవాలన్నారు. ప్రధానంగా తమ వంతుగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కనకదాసు చిత్రపటం ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ కురుబ సంఘం నాయకులు, ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ బాలాజీ, ప్రవీణ్, శివ, టీడీపీ నాయకులు రంగారెడ్డి, బేకరీ గంగాధర్, పాల్గొన్నారు.

పరిగిలో..

కురుబల దైవమైన కనకదాస జయంతి వేడుకలు పైడేటి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు గ్రామం నుంచి పొలిమేర సరిహద్దు ప్రాంతంలో ఉన్న సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ సమీపంలోగల కనకదాస విగ్రహానికి మహిళలు జ్యోతులను మోసుకెళ్లి తమ భక్తిని చాటుకున్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కురుబ సంఘప్రజలు పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో ప్రతిభ

గుడిబండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గుడిబండ మండలం బూదిపల్లి తండాకు చెందిన సత్యప్రకాష్, అమృతల కుమార్తె ఎస్.కోవెల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు సత్యప్రకాష్ తెలిపారు. అమరాపురం మండలం హాలుకూరు సమీపంలోని బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎస్.కోవెల 9వతరగతి చదువుతోంది. ఇటీవల జరిగిన ఏలూరు జిల్లా పెడవేణిలో జరిగిన షాట్‌పుట్ క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి సత్తా చాటింది.

క్రైం కార్నర్

30 మంది విద్యార్థులకు అస్వస్థత

పావగడ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): తాలూకా పరిధిలోని కోననకురికె గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పావగడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకొంది. ఎప్పటిలాగే మధ్యాహ్న భోజనం సేవించిన అనంతరం ముగ్గురు విద్యార్థులకు ఒకరి తర్వాత ఒకరికి వాంతులు, విరేచనాలు కావడంతో విషయాన్ని ప్రధానోపాధ్యాయురాలు లోకమ్మ దృష్టికి వంటవారు తీసుకెళ్లారు. ఈవిషయం తెలుసుకొన్న లోకమ్మ వెంటనే 108కు సమాచారం అందించి విద్యార్థులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అన్నిరకాల వైద్య పరీక్షలు చేయించి తగిన చికిత్స అందించారు. అనంతరం బీఈఓ ఇంద్రాణమ్మ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని వైద్యులతో అడిగి పరిస్థితిని సమీక్షించి తెలుసుకొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేదన్న తరువాతనే ఆస్పత్రి నుండి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది ఊపిరి పీల్చుకొన్నారు. విషాహారం వల్లనే ఘటన చోటుచేసుకొందని వైద్యులు తెలిపారు.

ద్విచక్రవాహన ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గోరంట్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని హిందూపురం ప్రధాన రహదారి మల్లాపల్లి వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తాపడడంతో శ్రీనివాసనాయక్ శుక్రవారం తీవ్రంగా గాయపడ్డారు. పాలసముద్రం పంచాయతీ మిషన్‌తండాకు చెందిన శ్రీనివాసనాయక్ ద్విచక్రవాహనంపై గోరంట్లకు వస్తుండగా, మల్లాపల్లి వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ఉన్నఫలంగా గొర్రె అడ్డురావడంతో వాహనం అదుపు తప్పి అతడి తలకు గాయమైంది. అతడి ముక్కునుంచి రక్తం వస్తుండగా గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ వినోద్‌కుమార్ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం 108లో హిందూపురం తరలించారు.

ట్రాక్టర్ నుంచి జారిపడి యువకుడి మృతి

రొళ్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రొళ్ల మండలం మలసంద్రం గ్రామంలో సిద్దేగౌడ ఇంటిలో పనిచేస్తున్న కరేసంగనపల్లి గ్రామ నివాసి ఆదికేశవ(22) శుక్రవారం ట్రాక్టర్ నుంచి పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ట్రాక్టర్ కిందకు జారిపడినట్లు తెలిపారు.

తండ్రి పెద్ద తిమ్మప్ప ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ బాలాజీ కేసు నమోదుచేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మడకశిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


ఆదికేశవ మృతదేహం